నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
మంగళవారం మార్చి 25, 2025

ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు ఇస్తే తప్పేంటి?

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు మాట్లాడిన మాటలు వక్రీకరిస్తున్న బిజెపి నాయకులు మొదట మత రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు విమర్శించారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో విద్యా వ్యవస్థను పెంచాలి గుళ్లు కడితే బిచ్చగాళ్లు అవుతారు,బడులు కడితే విద్యావంతులు అవుతారని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడిన సందర్భాన్ని వక్రీకరిస్తూ రాజకీయ రంగు పులిమి బిజెపి నాయకులు ఎన్నో ఆరోపణలు చేశారని ప్రస్తుతం ఇఫ్తార్ విందు ఇచ్చిన కూడా మత రాజకీయాలు చేస్తున్నారని అనిల్‌రావు విమర్శించారు. బిజెపి పార్టీ హిందుత్వాన్ని అడ్డుపెట్టుకొని మత రాజకీయాలు చేయొద్దని హెచ్చరించారు. రంజాన్ పండుగ సందర్భంగా ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు వ్యక్తిగతంగా ఆర్థికంగా శుభాకాంక్షలు ఇఫ్తార్ విందులను ఇస్తూ కుల మతాలకు అతీతంగా ఆదర్శంగా ఉండే వ్యక్తిని అగౌరవంగా మాట్లాడడం కించపరచడం సరికాదని అన్నారు.

పుల్లయ్య కుంట తూమును తెరిపించాలి

నవతెలంగాణ-వరంగల్

అక్రమానికి గురైన పుల్లయ్య కుంట తూమును తెరిపించాలని అధ్యక్షులు చింత పట్ల కమలాకర్‌అన్నారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో ప్రజావాణిలో కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వకడేను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ ఆయన మాట్లాడుతూ రంగసాయిపేట లెనిన్ నగర్ 42వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ పరిధిలో ఉన్న పుల్లాయికుంట తోము నీటి ప్రవాహం అక్రమానికి గురైందన్నారు. ఒక ప్రైవేటు వ్యక్తి కుంట ప్రవాహం వెళ్లే తూమును ప్లాట్ చేసుకొని ఆక్రమించుకోవడం జరిగిందన్నారు. దీని వల్ల లెనిన్ నగర్, ఆర్టిఎ ఆఫీస్, ప్రాంతం గత సంవత్సరం వర్షాలు కురిసిన సందర్భంగా వరద ముప్పుకు గురైందనీ తెలిపారు. అప్పుడు అధికారులు దష్టికి కూడా తీసుకెళ్లామని తెలిపారు. పై నుండి వచ్చే వరద నీరు పుల్లాయికుంటలో చేరి తూము ద్వారా కిందికి వెళ్ళేది. దీనిని ఓ ప్రైవేట్ వ్యక్తితోనే ఫ్లాట్‌గా మార్చుకొని ఆక్రమించుకొని ఆ నీటి ప్రవాహాన్ని బయటకు వెళ్లడానికి 5 ఫీట్ల పైపు అండర్ గ్రౌండ్‌లో వేసి ఆ తూమును పూడ్చివేశాడు. దానితో నీరంతా ఆగి 250కుటుంబాలు వరదల్లో మునిగిపోతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుమార్, కోశాధికారి సంతోష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

ఐనవోలు మండలంలోని పంథిని గ్రామ మాజీ ఎంపీటీసీ బోయినపల్లి సోమేశ్వర్‌రావు ఇటీవల మరణించగా సోమవారం దశదిన కార్యక్రమానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ పంథినిలోని వారి స్వగృహానికి వెళ్లి సోమేశ్వరరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి సొసైటీ చైర్మెన్ యం. మనోజ్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ,బీఆర్ఎస్ మండక ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, సీనియర్ నాయకులు చింతపట్ల సోమేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్, మండల నాయకులు, గ్రామ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నేటి నుంచి రైతు ఉత్పత్తి దారుల సంఘాల మేళా

జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ

నవతెలంగాణ-వరంగల్

రైతు ఉత్పత్తిదారుల సంఘాల మేళాను రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ అన్నారు. వరంగల్ జీ.ఎం కన్వెన్షన్ హాల్, నక్కలపల్లి రోడ్, రంగసాయిపేట, వరంగల్ నందు, స్మాల్ ఫార్మర్స్ అగ్రి బిజినెస్ కన్సార్టియం, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ మాట్లాడుతూ మూడు రోజుల కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన 40 రైతు ఉత్పత్తిదారు సంఘాల ఉత్పత్తులకు సంబంధించిన ప్రదర్శన స్టాల్స్, అమ్మకం చేపట్ట పడుతుందన్నారు. రైతు ఉత్పత్తిదారు సంఘాల ఉద్దేశం, లక్ష్యాలు, విజయాలు, కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల నుండి పొందే టటువంటి వివిధ బ్యాంకు లింకేజీ పథకాలు వివిధ నిష్ణాతులైన శాస్త్రవేత్తల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం అందరూ రైతులకు అందించబతుందని తెలిపారు.

పర్వతగిరి : నేటి నుంచి ఈ నెల 27 వరకు జరిగే రైతు ఉత్పత్తి దారుల సంఘాల మేళాపే జయప్రదం చేయాలని మండల వ్యవసాయ అధికారి టి.ప్రశాంత్‌కుమార్ తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పొందే బ్యాంకు లింకేజీ పథకాలపై తెలంగాణ రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారు సంఘాల మేళ, జి.ఎం. కన్వెన్షన్ హాల్, నక్కలపల్లి రోడ్, రంగసాయిపేట, వరంగల్‌లో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలం లోని రైతులందరూ వినియోగించుకోవాలని తెలిపారు.

శ్రవణ్ శాస్త్రికి ఉగాది పురస్కారం

జ్యోతిర్మిత్ర అవార్డుతో సత్కారం

నవతెలంగాణ-నెక్కొండ


నెక్కొండకు చెందిన ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత, జ్యోతిష వాస్తు పండితులు శ్రవణ్‌శాస్త్రి బూరుగుపల్లికి ఉగాది పురస్కారం ప్రధానం చేశారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల వాస్తు, జ్యోతిష పండితులతో విశ్వజ్యోతి జ్యోతిష విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో విజయవాడలో ఆదివారం జరిగిన జ్యోతిష సమ్మే ళనంలో శ్రవన్ శాస్త్రిని సత్కరించారు. లబ్ధప్రతిష్ఠులైన జ్యోతిష వాస్తు పండితులు, బహు జ్యోతిష గ్రంథ రచయితలు డాక్టర్ పుచ్చా శ్రీనివాసరావు , లక్కావజ్జుల విజయ సుబ్రహ్మణ్య సిద్ధాంతి, ఆదిపూడి శివ సాయిరాం, విశ్వ జ్యోతి జ్యోతిష విజ్ఞాన సంస్థ చైర్మన్ ద్యాగం విశ్వనాథం ,ప్రముఖ న్యూమరాలజిస్ట్ శ్రీకాంత్ శర్మ ల సమక్షంలో జ్యోతిర్మిత్ర అవార్డును, ఉగాది పురస్కారం అందించి శాలువా కప్పి సన్మానించి అభినందించారు. నెక్కొండ ప్రాంతంలో జ్యోతిష వాస్తు రంగాలలో సేవలు అందిస్తూ ఇప్పటికే ప్రఖ్యాత ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు, బెస్ట్ సైంటిఫిక్ ఆస్ట్రాలజర్ అవార్డు, జ్యోతిష వాస్తు బ్రహ్మ, జ్యోతిష పరిహార భాస్కర, బెస్ట్ వేదిక్ ఆస్ట్రాలజర్ అవార్డు లను అందుకున్న శ్రవన్ శాస్త్రి తాజాగా ఉగాది పురస్కారాల్లో సత్కారం పొందారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత శ్రవన్‌శాస్త్రి మాట్లాడుతూ ఉగాది పురస్కారాల్లో ప్రముఖ పండితుల సరసన తన సేవలను గుర్తించి సత్కరించడం సంతోషమన్నారు. ఈ పురస్కారం వాస్తు జ్యోతిష రంగాల్లో తన బాధ్యతను మరింత పెంచుతున్నదన్నారు.



విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

ఆర్బీ ఎస్కే వర్ధన్నపేట టీం (బి) గత నెలలో మండలంలోని తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల (తురుకల సోమారం) విద్యార్థినులకు వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు సోమవారం ఆర్బీ ఎస్కే ద్వారా ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ గణేష్ యాడాల, డాక్టర్ రజిత, ఫార్మసిస్ట్ స్వాతి, సమీనా ఏఎన్ఎం,పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ జ్యోతిర్మయి, హెల్త్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లిలో గల దూడల మల్లికార్జునస్వామి ఆలయ అభివృద్ధి పునర్నిర్మాణానికి కేసముద్రంకు చెందిన బొల్ల నారాయణ-సుగుణ దంపతులు వారికి వెండి మీసాలు, కేతమ్మ, మేడలమ్మ ఎల్లమ్మ దేవతలకు బంగారం ముక్కు పుడుకలకుగాను రూ.35000 ఇచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు సోమవారం తెలిపారు.



ప్రసాద వితరణకు బియ్యం అందనేత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లిలోనిదూడల మల్లికార్జునస్వామి ఆలయానికి గోపనపల్లికి చెందిన ఆకుల రాజేష్-మాధవి దంపతులు స్వామి వారికి నైవేద్యం కోసం ప్రతి నెలా 25కిలోల బియ్యం అందజేస్తామని, ఇలా 20ఏండ్లు అందిస్తామని దాత రాజేష్ తెలిపారు. సోమవారం ఆలయ కమిటీ చైర్మెన్ బెల్లం రాధికరాజు సమక్షంలో 25కిలోల బియం అందజేశారు.

నేడు పర్వతగిరి తై బజార్ వేలం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని పర్వతగిరి గ్రామ పంచాయితీ పరిధిలో గల తైబజార్ వేలం మరియు షాపింగ్ కాంప్లెక్స్ వేలం నేడు (మంగళవారం) స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం లో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు గ్రామ ప్రత్యేక అధికారి,స్థానిక ఎంపిడిఓ శంకర్ నాయక్,పంచాయతీ కార్యదర్శి ఎస్. రఘు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆసక్తి గల వేలం పాట దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గుడిసెవాసులకు మౌలిక వసతులు కల్పించాలి

బల్దియా ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న గుడిసెవాసులకు మౌలిక సదుపాయాల వసతులు కల్పించాలని సోమవారం గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట సీపీఐ (ఎం) నాయకులు ధర్నా చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు సింగారపు బాబు,కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్ మాట్లాడారు. గ్రేటర్ వరంగల్‌లో నిరుపేద ప్రజలు ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని, ఎన్ని ప్రభుత్వాలు మారినా వారికి ఇంటి పట్టాలు, పర్మినెంట్ ఇంటి నెంబర్లు కానీ ఏ ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు గాని, అధికారులు గానీ ఇంటి నంబర్లు ఇవ్వక కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుడిసెవాసులకు హోల్డర్ నెంబర్ తీసేసి ఓనర్‌షిప్ నెంబర్ ఇవ్వాలని, వ్యక్తిగతంగా యజమాని పేరుతో ఇంటి పన్నులు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను కోరారు. సీసీ రోడ్లు డ్రైనేజీ కాలువలు లేక ఉన్న కాలనీలు ఎంహెచ్ నగర్ మెయిన్ రోడ్డు సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏకశిలానగర్, ఎస్‌పిఆర్ నగర్, రఘునాథ్ నగర్,లో, ఓరుగంటి సారంగపాణి నగర్, కారల్‌మార్క్స్ నగర్‌లలో రోడ్డు డ్రైనేజీ మంచినీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేకల లింగయ్య, అంబాల రవీందర్, కుమార్, మంద యాకయ్య,పూలమ్మ,మార్తా, లచ్చమ్మ సుజాత, శేఖర్, నగేష్, మనోహర్, సుకన్య, శారద,బుల్లోజు రమేష్, శ్రీనివాస్, గున్నాల ప్రభాకర్, విజయ, జహీద, సరిత తదితరులు పాల్గొన్నారు.



ఆశాల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి

నవతెలంగాణ-వరంగల్

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆశాలకు సియం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రూ.18వేలు ఫిక్స్ వేతనం, పని భద్రత హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాదు కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆశాల ముందస్తు అక్రమ అరెస్టులను కాసు మాధవి తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశా కార్మికులకు అనేక హామీలు ఇచ్చిందని, ఆ హామీలు అమలు చేయాలని ఏడాది నుండి జిల్లా అధికారులకు, ఎమ్మెల్యేలకు, రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా, ఆందోళనలు, పోరాటాలు చేపట్టినా సమస్య పరిష్కారం చేయలేదన్నారు. ఈ నేపథ్యంలో విసిగి వేసారిన ఆశా కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాదు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం తగదని విమర్శించారు. మహిళలని కూడా చూడకుండా రాత్రంతా పోలీస్ స్టేషనులో నిర్బందించడం సరైనది కాదని మండిపడ్డారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేరవేస్తూ, నిరంతరం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ఆశ కార్మికులకు వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం పెంచాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.అరెస్టు అయిన వారిలోకాసు మాధవితో పాటు జిల్లా ఆశా నాయకులు ఉష, సుజాత, సుమ, మంజుల, స్వరూప, సునిత, కోమల, శ్రీవాణి, ప్రమీల, పూలమ్మ ఉన్నారు.



డీఆర్‌సీసీ కేంద్రం సామర్థ్యాన్ని పెంచాలి

మేయర్ గుండు సుధారాణి

ప్రాసెసింగ్ యూనిట్లను ఆకస్మికంగా తనిఖీ

నవతెలంగాణ-వరంగల్

స్వచ్ఛ సర్వేక్షన్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నగర మేయర్ గుండు సుధారాణి సోమవారం గ్రేటర్ వరంగల్ పరిధిలో ఉన్న ప్రాసెసింగ్ యూనిట్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.సోమవారం హనుమకొండ అంబేద్కర్ గెస్ట్ హౌస్ వద్ద గల విండో కంపోస్ట్ యూనిట్‌ను మేయర్ సందర్శించి నిర్వహిస్తున్న లాగ్‌బుక్‌లు, సామర్ధ్యాలను పరిశీలించి ప్రస్తుతం చేస్తున్న ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత పెంచాలన్నారు. అనంతరం బాల సముద్రంలో గల కాంపోస్ట్ యార్డులో మేయర్ డీఆర్ సీసీ కేంద్రంతో పాటు కంపోస్టు యూనిట్, వర్మి కంపోస్టు తయారీ ప్రాంతం, కోకా పిట్ యూనిట్ ను పరిశీలించి పటిష్ఠ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కొబ్బరి బొండాలను ప్రాసెస్ చేయడం ద్వారా అనేక లాభాలు ఉన్నాయని తెలిపారు. కోకో పిట్ యూనిట్ నిర్వహణ ద్వారా 10మంది ఎస్‌హెచ్‌జీ మహిళలు ఉపాధి పొందుతున్నారని తెలిపారు. కోకో పిట్ యూనిట్‌ను బలో పేతం చేయడానికి వరంగల్ ప్రాంతంలో కోకోపిట్ యూనిట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్లను మేయర్ పరిశీలించారు.డీఆర్ సీసీ కేంద్రానికి ప్రతిరోజు ఒక టన్ను పొడి చెత్త చేరేలా చర్యలు తీసుకోవాలని, స్వచ్ఛ ఆటో దారులు పొడి చెత్తను తప్పనిసరిగా అందజేయాలని అన్నారు.తడి చెత్తను కంపోస్టు ఎరువుగా మార్చిన అనంతరం వర్మి కంపోస్టు ఎరువు తయారు చేసే ప్రాంతంలో పర్యటించి ఎరువు తయారి విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. బయో మీథనైజేషన్ ప్లాంట్ ను వెంటనే మరమ్మతులు చేసి నిర్వహ నలోకి తీసుకోవాలని సీఎంహెచ్‌ఓను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సీఎంహెచ్‌ఓ డాక్టర్ రాజారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్‌లు సంపత్‌రెడ్డి, అనిల్ వావ్ ప్రతినిధి పవన్ తదితరులు పాల్గొ న్నారు.



ఏనాడైనా కార్మికుల పక్షాన నిలబడ్డావా?

- నన్నపునేని బహిరంగ చర్చకు రావాలి

- ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

నవతెలంగాణ కాశిబుగ్గ

ప్రతిపక్ష పార్టీలో ఉండి ఏనాడైనా కార్మికుల పక్షాన నిలబడ్డావా అని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ప్రశ్నించారు. సోమవారం కాశిబుగ్గ రాంకీలోని మాజీ స్టాండింగ్ కమిటీ చైర్మన్, 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడారు. ఆజం జాహి కార్మికులకు ఇళ్లపట్టాలు ఇస్తామని, ఎన్నికల సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీకి కట్టుబడి లేరని మాజీ ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. కార్మిక భవనం నరేందర్ మేయర్, ఎమ్మెల్యేగా ప్రభుత్వంతో మున్సిపల్ పర్మిషన్ ఎలా ఇప్పించారని అన్నారు. ఈ విషయాన్ని తాను శాసనమండలిలో మాట్లాడినట్లు తెలిపారు. తప్పుడు పత్రాలు సృష్టించిన వారిపై చర్యలు తీసుకుని, పర్మిషన్ రద్దు చేయాలని కోరినట్లు తన వద్ద ఆధారాలు ఉన్నాయని, మాజీ ఎమ్మెల్యే నరేందర్‌కు దమ్ము ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. అనంతరం ఇటీవల ఖిలా వరంగల్‌లో జరిగిన గొర్రెల సజీవ దహనంపై విచారణ చేపట్టాలని డీజీపీ, సిపిలను కలవనున్నట్లు ఎమ్మెల్సీ సారయ్య తెలిపారు. సమావేశంలో కార్పొరేటర్ బస్వరాజు శిరీష మాజీ కార్పొరేటర్ దామెర సర్వేశం, బిల్లా శ్రీకాంత్, జన్ను అరుణ్ యూత్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కురివి పరమేష్ సీనియర్ నాయకులు గోరంటాల రాజు, జన్ను రవి, కరాటే ప్రభాకర్, చాగంటి శ్రీనివాస్, తోట బాలరాజు, పెండ్యాల కొమరయ్య, గజ్జల లింగమూర్తి, జన్ను వేణు, గంజి సాంబయ్య, జింజిరాల వేణు, ఆంజనేయులు, ఉమేందర్, రాజు, బాబు పాల్గొన్నారు.





రానున్నది కేసీఆర్ రాజ్యమే

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్రంలో మళ్లీ రానున్నది కేసీఆర్ రాజ్యమేనని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పష్టం చేశారు.వర్ధన్నపేట నియోజకవర్గం, పర్వతగిరి, ఐనవోలు, వర్ధన్నపేట మండల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఐనవోలు మండలంలోని పంథినిలో సోమవారం ఏప్రిల్ 27న జరిగే బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, జిల్లా మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పురవీధుల గుండా గరుడ వాహన సేన

నవతెలంగాణ-కాశిబుగ్గ

మట్టెవాడలోని శ్రీవేణుగోపాలస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రెండో రోజు యాగశాల ప్రవేశం, గరుడ వాహన సేన పురవీధుల గుండా అత్యంత వైభవంగా జరిగింది. 22వ డివిజన్ కార్పొరేటర్ బసవరాజు కుమారస్వామి కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. సాయంత్రం కూచిపూడి నత్య ప్రదర్శన, తీర్థ ప్రసాదం వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, బ్రహ్మోత్సవాల కమిటీ అధ్యక్షులు ఇరుకుల్ల రమేష్, కొత్త వెంకటకష్ణ, పబ్బ విశ్వప్రసాద్, తోట నవీన్, బెజగం రజినీకాంత్, పనేశ్, దివ్వెల శ్రీనివాస్, నీల రాజన్న, నాగరాజు, సత్యనారాయణ, సర్వేశ్వర్‌రావు, ఎలగందుల రమేష్, పసునూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆధనపు కలెక్టర్ సంధ్యారాణి డిఆర్‌ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు వరంగల్ సత్యపల్ రెడ్డి,నర్సంపేట ఉమరాణితో కలసి జిల్లావ్యాప్తంగా ప్రజల నుండి పలు సమస్యలపై మొత్తం 85దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను మానవతా దక్పథంతో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ మండల ప్రత్యేక అధికారులతో వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చేపడుతున్న చర్యలు, విద్యుత్ సరఫరా, తదితర అంశాలపై మండలాల వారీగా కులంకషంగా సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్య దేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కారించాలి

ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించి పరిష్కార నిమిత్తం వివిధ విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, బయలజిస్ట్ మాధవ రెడ్డి, సెక్రటరీ అలివేలు, హెచ్‌ఓ రమేష్, ఇన్చార్జి సీపీ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్ పాల్గొన్నారు.



బీఎల్‌ఓల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

-ఆర్డీవో కార్యాలయంలో వినతి

నవతెలంగాణ-ఖానాపూర్

బీఎల్‌ఓల 14నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని బీఎల్‌ఓ ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆర్డిఓ కార్యాలయంలో శ్రీనివాస్‌కి వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అతి తక్కువ వేతనంతో బిఎల్‌ఓగా విధులు నిర్వహిస్తున్న వారికి సకాలంలో వేతనాలు అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామనిఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థాయి వ్యవస్థలో పారిశుధ్య కార్మికులుగా బాధ్యత నిర్వర్తిస్తూ, బిఎల్‌ఓలుగా పూర్తి బాధ్యత నిర్వర్తిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న తమకి సకాలంలో వేతనాలు అందక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి తమకు రావాల్సిన గౌరవితనా లను వెంటనే మంజూరు చేయాలని లేఖలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కత్తి కుమారస్వామి,కార్యదర్శి కాసు యాకయ్య, ఉపాధ్యక్షులు ఐలుమల్లు సభ్యులు జి.బిక్షపతి ఏ శ్రీను. ఎస్ రాజు. బి శంకర్. బి రవీందర్ సభ్యులు పాల్గొన్నారు.

చింతకాయ కోసం పెళ్లి

చెట్టు నుండి పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-వర్ధన్నపేట

చింతకాయ కోసి అమ్ముకుని ఉపాధి పొందుతున్న నేతావత్ నిమ్మా చింతచెట్టు నుండి జారిపడి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. వర్ధన్నపేట పట్టణ పరిధిలోని 5వ వార్డులో నిలగిరి స్వామితండాకి చెందిన నేతవత్ నిమ్మా (35) ఇల్లంద గ్రామంలో చింతకాయ కోయడానికి వచ్చి చెట్టు ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్టు వర్ధన్నపేట ఎస్సై చందర్ తెలిపారు.

నెక్కొండ సంత వేలం పాటలు వాయిదా

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి మంగళవారం నిర్వహించే అంగడి సంత వేలం పాటలు వాయిదా పడినట్లు ఎంపీఓ దయాకర్ తెలిపారు. తైబజార్, పశువుల రహదారికి నిర్వహించిన వేలం పాటలో కాంట్రాక్టర్లు ప్రభుత్వ నిర్ణయించిన ధర కన్నా తక్కువగా పలకడంతో మూడోసారి వాయిదా వేసినట్లు చెప్పారు. మేకలు, పశువుల రహదారి కోసం ప్రభుత్వ ధర రూ.11.58 లక్షలు, తై బజారుకు 1.53లక్షలు నిర్ణయించగా కాంట్రాక్టర్లు వేలం పాటలో తక్కువగా రాగా వాయిదా వేసినట్లు కార్యదర్శి సదానందం చెప్పారు.

లింగంపల్లిని జీపీగా ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్ పరిధిలోని లింగంపల్లిని నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని సోమవారం ప్రజావాణిలో భాగంగా వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ సీఈవో రామ్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానికులు రవీందర్, అరిగెల రామకష్ణ, తదితరులున్నారు.

ముల్కనూరులో విగ్రహాల తొలగింపుపై ఉత్కంఠ

నవతెలంగాణ-భీమదేవరపల్లి



మండలంలోని ముల్కనూర్ బస్టాండ్ కూడలిలో భారతరత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం, తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని తొలగించడంపై ఆర్టీసీ అధికారులకు అంబేద్కర్ సంఘ నాయకుల మధ్య సోమవారం రసాభాస చోటుచేసుకుంది. ఎల్కతుర్తి నుండి సిద్దిపేట వైపు నేషనల్ హైవే రోడ్డు వెడల్పులో భాగంగా అంబేద్కర్, తెలంగాణ అమరవీరుల స్థూపాలను తొలగించవద్దంటూ అధికారులను అంబేద్కర్ సంఘం నాయకులు కోరారు. ఒకవేళ తొలగిస్తే పునర్నిర్మాణం కోసం బస్టాండ్ ఆవరణలో పెట్టవద్దంటూ ఆర్టీసీ అధికారులు రోడ్డువెడల్పు చేస్తున్న అధికారులకు సూచించారు. విగ్రహాలను తొలగించి బస్టాండ్ ఆవరణలో పెడుతున్నారని తెలిసి ఆర్టీసీ అధికారులు కరీంనగర్ డిప్యూటీరీజినల్ మేనేజర్ భూపతి రెడ్డి, హుజురాబాద్ డీఎం రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో విజిలెన్స్ సీఐ రవీందర్, ఎస్ఐ రామచంద్రం, హెడ్ కానిస్టేబుళ్లు, సిబ్బంది బస్టాండ్ ఆవరణలో పహారానిర్వహించారు. విగ్రహాల తొలగింపుపై ముల్కనూర్ లో ఉత్కంఠ నెలకొంది.

లైబ్రరీకి గడియారాలు బహుకరణ

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లైబ్రరీకి రెండు గడియారాలను ఇమ్మడి ఎల్లయ్య జ్ఞాపకార్థం తన కుమారుడు రవీందర్ బహుకరించినట్లు కళాశాల లైబ్రేరియన్ నరసయ్య , ఆర్ట్స్ కళాశాల ఎన్జీవో సంగం అధ్యక్షుడు రాజు తెలిపారు. ఈ సందర్భంగా గడియారాలు బహుకరించిన రవీందర్ ను అధ్యాపకులు డాక్టర్ ఆదిరెడ్డి, డాక్టర్ సతీష్, బోధ నేతర సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి సుశీల్, ఐలయ్య ప్రకాష్, వివేక్, సుధాకర్, భాస్కర్, నిజాముద్దీన్ తదితరులు అభినందించారు.

గణిత శిక్షణ విద్యార్థులకు అభినందన

నవతెలంగాణ-సుబేదారి

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు పి. సాయికిరణ్, సంధ్యారాణి ప్రతిష్టాత్మక మ్యాథమెటిక్స్ ట్రైనింగ్ అండ్ టాలెంట్ సెర్చ్ ప్రోగ్రామ్ ఎంపికై ఈనెల 17 నుంచి 22 వరకు వారం రోజులపాటు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో శిక్షణ పొందారు. దేశంలోనే అత్యంత ప్రాముఖ్యత గల గణిత శిక్షణాశిబిరాల్లో ఎంటీటీఎస్ కు అధిక ప్రాధాన్యత ఉంది మారుమూల ప్రాంత విద్యార్థులకు ఆధునిక గణితమును నెంబర్ సిస్టం, ఆల్జీబ్రా, సెట్ థియరీ, హోమోజీనియస్, నాన్ హోమోజినిస్ ఈక్వేషన్స్‌లో మెలకువలు నేర్పించడంతో పాటు సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేకంగా రూపొందించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జ్యోతి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గణిత విభాగా ఇన్చార్జి అధిపతి డాక్టర్ టి.నాగయ్య, డాక్టర్ అంజన్ రావు డాక్టర్ రహమాన్ పాల్గొన్నారు.

ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-పరకాల



తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమకారుల చైతన్య యాత్ర సోమవారం పరకాల పట్టణానికి చేరుకుంది. ఈ యాత్రకు పెద్దకోడెపాక మాజీ సర్పంచ్ ఇమ్మడిశెట్టి రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి అమరధామం వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రతి ఒక్క ఉద్యమకారునికి ఉద్యోగానికి 250 చదరపు గజాల భూమి, 25వేల రూపాయల పెన్షన్ చెల్లించేలా ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి ప్రకటించాలన్నారు. అలాగే తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు అందించాలన్నా రు. వరంగల్ జిల్లా కన్వీనర్ దామెర మొగిలి, ఆలేటి రవీందర్,బస్సుల సంజీవయ్య, బొచ్చు కుమార్, గజ్జి శంకర్, పల్లబోయిన సారయ్య, ఏలి నరసింహారావు, ఆరే సాంబరెడ్డి, గిద్దలూరు రామన్నచల్లా శ్రీనివాస్ రెడ్డి, రంగు మహేందర్, ఎండి.రఫీ, ఆడ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఆర్‌సీ సోషల్ మీడియా కన్వీనర్‌గా రాజు

నవతెలంగాణ-దామెర



జాతీయ మానవ హక్కుల కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసిన్, రాష్ట్ర చైర్మన్ బద్దిపడిగా శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్‌హెచ్‌ఆర్‌సీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బాల్నే లక్ష్మి, హన్మకొండ జిల్లా చైర్మన్ దుబాసి నవీన్, వరంగల్ జిల్లా చైర్మన్ గంగుల అశోక్ ఆధ్వర్యంలో హనుమకొండలో సమావేశం నిర్వహించి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా కొమ్ము రాజు నినియమించారు. అనంతరం నూతనంగా ఎన్నికైనా కన్వీనర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి కృజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర కబడ్డీ జట్టు కెప్టెన్‌గా రసాల శివ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టు కెప్టెన్‌గా హనుమకొండ జిల్లా కబడ్డీ క్రీడాకారుడు రసాల శివను ఎంపిక చేశారు. ఈ నెల బీహార్ రాష్ట్రం పాట్నాలో 27 నుండి 30 వరకు జరిగే సబ్ జూనియర్ జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనే తెలంగాణ రాష్ట్రం కబడ్డీజట్టు కెప్టెన్‌గా వ్యవహరించనున్న హనుమకొండ జిల్లా కబడ్డీ క్రీడాకారుడు రాసాల శివను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, హనుమకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ అజీజ్ ఖాన్, కార్యదర్శి ఆకుల సారంగపాణిలు అభినందించారు.

ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ నేను ఈ స్థాయిలో ఎదగడానికి సహాయపడినవారికి జిల్లా కబడ్డీ అసోసియేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT HANUMAKONDA
O.S.NO. 41 OF 2024

Between :-
Penta Reddy Deepika ...Plaintiff
And
1. Basani Sharadha Devi
2. Cheruku Naga Sathyam
3. Byri Chaithnya Kumari
4. Kandhi Srilatha
5. N.Samarasimha ...Defendants

NOTICE

To 1. Basani Sharadha Devi W/o B.Keshavulu, Aged: 52 years, (D-1) Occu: Household, R/o Bhavani Nagar, Hanamkonda City & Dist.,
2. Kandhi Srilatha D/o Devender Reddy W/o Shiva Kumar, (D-4) Aged: Major, R/o H.No.2-9-55/1, Srinagar Colony, N.G.O's Colony Road, Hanumakonda, Hanumakonda Dist.,

Please take notice that the above named plaintiff filed suit for the relief of injunction against you and others in respect of the suit schedule property and the same is posted on 27-03-2025 for your appearance. Therefore, you are hereby requested to appear on 27-3-2025 at 10.30 a.m., before the Hon'ble Principal Junior Civil Judge at Warangal either in person or through an Advocate, failing which, exparte orders will be passed against you by the above Hon'ble Court.

//BY ORDER OF THE COURT//
P.LAXMINARAYANA, Advocate
H.No. 1-7-1343, Road No.6, Advocates Colony, Hanumakonda City & District

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT HANUMAKONDA
O.S.NO. 42 OF 2024

Between:-
Bobbala Upender Reddy ...Plaintiff
And
1. Basani Sharadha Devi
2. Cheruku Naga Sathyam
3. Byri Chaithnya Kumari
4. Kandhi Srilatha
5. N.Samarasimha ...Defendants

NOTICE

To
1. Basani Sharadha Devi W/o B.Keshavulu, Aged: 52 years, (D-1) Occu: Household, R/o Bhavani Nagar, Hanamkonda City & Dist.,
2. Kandhi Srilatha D/o Devender Reddy W/o Shiva Kumar, (D-4) Aged: Major, R/o H.No.2-9-55/1, Srinagar Colony, N.G.O's Colony Road, Hanumakonda, Hanumakonda Dist.,

Please take notice that the above named plaintiff filed suit for the relief of injunction against you and others in respect of the suit schedule property and the same is posted on 27-03-2025 for your appearance. Therefore, you are hereby requested to appear on 27-3-2075 at 10.30 a.m., before the Hon'ble Principal Junior Civil Judge at Warangal either in person or through an Advocate, failing which, exparte orders will be passed against you by the above Hon'ble Court.

//BY ORDER OF THE COURT//
P.LAXMINARAYANA, Advocate
H.No. 1-7-1343, Road No.6, Advocates Colony, Hanumakonda City & District

గడ్డం కేశవమూర్తికి ప్రెస్‌క్లబ్ సభ్యుల సన్మానం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



గోవాలో జరిగిన 47వ భారత మాస్టర్స్ (వెటరన్) నేషనల్ బ్యాడ్మిం టన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తిని ప్రెస్ క్లబ్ బాధ్యులు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్‌లు శాలువాకప్పి, జ్ఞాపిక అందించి సత్కరించారు. ఈ సందర్భంగా వేముల నాగరాజు మాట్లాడుతూ పూర్వ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి సలహాలు, సూచనలు క్లబ్ కు అవసరమని, నిరంతరం జర్నలిస్టుల పక్షాన నిలుస్తూ నిజాలను నిర్భయంగా వెల్లడించే గొప్పననసున్న నాయకుడు కేశవమూర్తి అని కొనియాడారు. ఎంతో క్రమశిక్షణతో ఉంటే తప్ప 59 ఏళ్ల వయస్సులో షటిల్ ప్లేయర్ గా రాణించడం సాధ్యం కాదన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, ఈసీ మెంబర్ దిలీప్, జర్నలిస్ట్ యూనియన్ నాయకుడు కక్కెర్ల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-సుబేదారి

వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జరిగిన ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు స్వీకరించారు. జిల్లాలోని పలు మండలాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో 120 అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వివిధ సమస్యలను పెండింగ్ లో లేకుండా త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ వైవీ. గణేష్, డీఆర్‌డీఓ మేనశ్రీను, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, తహశీల్దార్‌లు భావుసింగ్, శ్రీపాల్‌రెడ్డి ఇతర జిల్లా అధికారులతో పాటు తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నీటిఎద్దడి నివారణ వెంటనే చర్యలు చేపట్టండి



నవతెలంగాణ-పరకాల

మండల పరిధిలోని గ్రామాలలో రానున్న వేసవి కాలంలో ఏలాంటి నీటి ఎద్దడి రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని పరకాల మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె.విజయ భాస్కర్ అధికారులను ఆదేశించారు. పరకాల మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఆర్‌డబ్ల్యుఎస్,విద్యుత్ శాఖ అధికారులతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో ఎండలు విపరీతంగా పెరిగి నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున పంచాయతీ కార్యద ర్శులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఏలాంటి నీటి సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు. ఎంపీడీవో ఆంజనేయులు మాట్లాడుతూ బోర్లు చెడిపోయినా విద్యుత్ సరఫరా సమస్యలు ఉన్నా ముందస్తుగా సమాచారం ఇచ్చినట్లైతే పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళి సమస్య పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ డిప్యూటీ ఈఈ మధుకుమార్, పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ జయశంకర్, విద్యుత్ శాఖ ఏఈ, అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

క్షయవ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-కమలాపూర్



క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ నాగరాజు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ క్షయ (టిబి)వ్యాధి బ్యాక్టీరియా వల్ల కలిగే ఒక అంటూ వ్యాధి అని ఇది చాలా తరచుగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుందన్నారు. టీబీ ఉన్నవారు దగ్గిన ,తమ్మిన ,ఉమ్మి వేసినప్పుడు, ఇదిగాలిద్వారా ఇతరులకు వ్యాపిస్తుందన్నారు. ప్రపంచజనాభాలో దాదాపుపావువంతు మంది టీబీ బ్యాక్టీరియాతో బాధపడుతున్నారు. దీర్ఘకాలిక దగ్గు,ఛాతిలో నొప్పి,బలహీనత, అలసట, బరువు తగ్గుట, జ్వరం, రాత్రిపూట చెమటలు పట్టుట వంటి లక్షణాలు రెండు వారాల కన్నా ఎక్కువ ఉన్నవారు టీబీగా భావించి పరీక్షల ద్వారా నిర్ధారణ చేసుకొని క్రమం తప్పకుండా మందులు వాడితే తప్పకుండా టీబీ నివారించవచ్చు అని తెలిపారు. మండలంలోని ఇతర సబ్‌సెంటర్లలో కూడా టీబీ అవగాహన ర్యాలీలు, ప్రతిజ్ఞలు చేపించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహిత్, డాక్టర్ అరుణ్, టీబీ మోడల్ పర్సన్ ప్రభాకర్, ఆరోగ్య పర్యవేక్షకులు, స్టాఫ్ నర్స్ లు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్స్ మెల్, ఆశా కార్యకర్తలు, పీహెచ్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



గత కొన్నేళ్లుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న హనుమకొండ కొత్తూర్ జెండాకు చెందిన మార్త సంపత్ విషయాన్ని ఫౌండేషన్ సభ్యులు ఆకుల వెంకటేశ్వర్లు ద్వారా సమాచారం తెలుసుకున్న బెస్ట్‌ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ సంఘం సభ్యుల సహకారంతో రూ.10వేలఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బెస్ట్‌ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు ఆకుల వెంకటేశ్వర్లు, పొన్నం రాజు,దండు చిరంజీవి, నీరటి రాజు, విజయ్, కొండల్‌రెడ్డి, వెల్ది మధు, పతంగి భాస్కర్, సుధాకర్, బరిగేలా భాస్కర్,కుటుంబ సభ్యులు అనురాధ, అమ్ములు, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-శాయంపేట

వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు అధ్యక్షునిగా పరకాల రఘు, ఉపాధ్యక్షుడిగా పరికి రమేష్, ప్రధాన కార్యదర్శిగా అరికిల్ల దేవయ్య, కోశాధికారిగా అరికిల్ల ప్రేమేందర్, కార్యదర్శులుగా బాసాని శ్రీహరి, సారంగపాణి, బాసాని సాంబమూర్తి, కుక్కల రమేష్, సభ్యులుగా శ్రీనాథ్, గూడెపు హరికృష్ణ, కుమారస్వామి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతు అందరూ ఆరోగ్యంగ ఉండాలంటే వాకింగ్ను నిత్య జీవితంలో ఒక భాగం చేసుకోవాలన్నారు. చాలా మంది చిన్న వయస్సులోనే బీపీ, షుగర్ బారిన పడుతున్నారని, ప్రతి రోజూ ఉదయం వాకింగ్ తప్పనిసరిగా చేయాలని సూచించారు. అనంతరం రఘును శాలువాతో వాకర్స్ సత్కరించారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా


ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఇటీవల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా విజయం సాధించిన పింగిళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షత నిర్వహించిన సమావేశం లో డైట్ కళాశాల 1992-93 క్లాస్ మేట్స్ సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నా విజయంలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరికి నేను జీవితాంతం రుణపడి ఉంటానని, అదేవిధంగా టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీరు ఇచ్చిన అవకాశంతో 24/7 అందుబాటులో ఉండి విద్యసామాజిక సమస్యలపై దృష్టి సారిస్తానని తెలిపారు. అనంతరం హర్షధ్వానాల మధ్య సన్మాన పత్రం మిత్రుడు ఆనందాచారి పఠనం చేయగా శ్రీపాల్, ఆయన సతీమణి డాక్టర్ నవితను శాలువా, గజమాల, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డి.రమేష్ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్, బిల్లా సుధీర్ రెడ్డి, శ్రీనాథ్, డాక్టర్ సదయ్య, ఎ.మల్లయ్య, సౌభాగ్యలక్ష్మి వేదికను అలంకరించగా స్టేజి యాంకరింగ్ కృష్ణవేణి, సరళ, శ్రీధర్, వసుంధర, భానుప్రకాష్‌రెడ్డి, చల్లా రాజిరెడ్డి, గోలి నవీన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రమేశ్, కోలా శంకర్, అలివేలు మంగ, శ్రీనివాస్, సరిత,లక్ష్మారెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆపన్నహస్తం కోసం తెలంగాణ ఉద్యమకారుడి ఎదురుచూపు

- ప్రాణాపాయ స్థితిలో వెంటిలెటర్‌పై చికిత్స
- ఆకాకాని శ్రీధర్‌ను ఆదుకోవాలని కుటుంబ సభ్యుల వినతి

నవతెలంగాణ-ఆత్మకూరు





ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమంలో చురుకుగా పని చేసిన కార్యకర్త నేడు రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని ఒక ఆసుపత్రిలో వెంటిలెటర్‌పై చికిత్స పొందుతూ నిస్సహాయ స్థితిలో ఉన్నాడు. వివరాలలోకి వెళితే ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామానికి చెందిన కాకాని శ్రీధర్ 25 ఏళ్ల క్రితం టీఆర్‌ఎస్‌లో కార్యకర్తగా చేరి ప్రత్యేక తెలంగాణ కోసం పూర్తిస్థాయిలో కార్య కర్తగా ఉద్యమంలో పాల్గొన్నారు. ఆ తర్వాత టిఆర్‌ఎస్‌లో పూర్తిస్థాయి కార్యకర్తగా పనిచేయడంతో ఆత్మకూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పనిచేశారు .అయితే 2025 మార్చి15 న ఆత్మకూరు నుంచి బైకుపై నీరుకుల్ల స్వగ్రామానికి వస్తుండగా నీరుకుల్ల క్రాస్ వద్ద ఎదురుగా వస్తున్న బైకు ఢీ కొనడంతో తీవ్ర గాయాలు కావడంతో వరంగల్ లో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. గాయాలు తీవ్రంగా కావడంతో ఇబ్బందిగా తయారైంది. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి శ్రీధర్‌ను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం శ్వాసకు ఇబ్బంది కావడంతో ఆ ఆస్పత్రి వర్గాలు హైదరాబాద్‌కు తరలించాలని సూచనలు చేశారని కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం కాకాని శ్రీధర్‌ను హైదరాబాదులోని యశోద ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో ప్రస్తుతం శ్వాసకు ఇబ్బంది కావడంతో వెంటిలెటర్‌పై చికిత్స చేస్తున్నారని అతని భార్య స్వప్న తెలిపారు. ఆసుపత్రిలో చికిత్సకు దాదాపు రూ.10లక్షలు అవసరమవుతాయని డాక్టర్లు తెలిపారని తమకు ఆదుకోవాలని ఆమె అన్నారు. టిఆర్‌ఎస్ లో పూర్తిస్థాయిగా శ్రీధర్ పనిచేశారని ఆమె తెలిపారు. ప్రస్తుతం ఇల్లు గడపడమే కష్టంగా మారిందని రూ.10 లక్షలు చికిత్సకు ఎలా తేవాలని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నిస్సహాయ స్థితిలో వున్న, తమ భర్తఆసుపత్రిలో చికిత్సకు ఆర్థిక సాయం అందించాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ ,మాజీ ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు లను కోరారు.

తమకు సాయం అందించే వారు 99663 28357 ఫోన్ నెంబర్ కు ఫోన్ పే ద్వారా, ఇతర రకాల ద్వారా సాయం అందించాలని కోరారు. తమను ఆదుకోవాలని టీఆర్‌ఎస్ నాయకులను కోరారు.

సీపీని కలిసిన ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ గా భాధ్యతలు చేపట్టిన సన్ ప్రీత్ సింగ్ ను పబ్లిక్ ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్ సంతోషినితో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు వరంగల్ పోలీస్ కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ నేరానికి పాల్పడిన నిందితులకు శిక్ష పడేందుకు కృషిచేసి బాధితులకు న్యాయం అందించాలన్నారు. సిపిని కలసినవారిలో అసిస్టెంట్ డిప్యూటీ డైరెక్టర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మురళీధర్ రావు, పీపీలు రవి కిరణ్, బృంద, ఏపీపీలు పావని, దుర్గ బాయి వున్నారు.

మోటర్ల చోరీతో రైతుల్లో ఆందోళన

నవతెలంగాణ-కమలాపూర్

మండల కేంద్రంలోని హుజురాబాద్ - పరకాల ప్రధాన రహదారికి వెంట ఉన్న కెనాల్ ద్వారా పంట పండించడం కోసం రైతులు బిగించిన వ్యవసాయ కరెంట్ మోటార్లు వరుసగా చోరీకి గురవడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటివరకు సుమారుగా 11మోటర్లు చోరీకి గురైనట్లు రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. ఒక్కో మోటార్‌కు సుమారు రూ.20వేలు వెచ్చించి తీసుకువచ్చిన మరుసటిరోజే చోరీలకు గురికావడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాపోయారు. పంట చేతికొచ్చే సమయానికి మోటార్లు చొరికి గురి అవ్వడంతో ఆందోళన చెందుతున్నారు. ఆరుకాలం కష్టపడిపంట పండించుకుందామంటే నీరు పెట్టడానికి అప్పుచేసి మోటార్లు కొనుగోలు చేస్తే ఇటువంటి వరుస దొంగ తనాలతో తీవ్రమైన నష్టాల్ని ఎదుర్కొంటున్నామని విచారం వ్యక్తం చేశారు. దీనిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు రైతులు పేర్కొన్నారు.

ఐపీఎల్ బెట్టింగ్‌కి పాల్పడితే కఠిన చర్యలు

నవతెలంగాణ-దామెర



ఐపీఎల్ 18న ప్రారంభమైన సందర్భంగా యువకులు, క్రికెట్ అభిమానులు, ఆన్లైన్ యాప్ లో బెట్టింగ్ పెట్టి మోసపోవద్దని మీ కుటుంబాన్ని రోడ్డుపాలు చేయొద్దని ప్రజల భద్రతే మా బాధ్యత అని దామెర ఎస్ఐ కొంక అశోక్ తెలిపారు. ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్, జూదం వంటిది చట్టానికి విరుద్ధమని ఆన్‌లైన్ బెట్టింగ్ జీవితాలను నాశనం చేస్తుందని, కుటుంబాలను రోడ్డున పడేసి చిన్నాభిన్నం చేసే ప్రమాదం ఉంటుందన్నారు. యువత, క్రికెట్ అభిమానులు బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులు కష్టపడి సంపాదించిన డబ్బులను బెట్టింగ్‌లో పోగొట్టుకొని ఆర్థికంగా నష్టపోకూడదన్నారు. ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడితే 100 డయల్‌గాని, 112కు గాని సమాచారం ఇవ్వాలన్నారు. ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచి బెట్టింగ్ పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఒగ్లాపూర్‌లో చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని ఓగ్లాపూర్ బస్టాండ్ సెంటర్లో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పంచా యతీ కార్యదర్శి ఇంజ పెల్లి నరేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంజపెల్లి నరేష్ మాట్లాడుతూ ప్రయాణికులు గ్రామస్తులు వేసవికాలం కావడంతో మంచినీటి కోసం ఇబ్బంది పడకుండా చలివేంద్రంలోని నీటిని ఉపయోగించుకొని దాహార్తిని తీర్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దామెర శంకర్, కిన్నెర రమేష్, కేలిపెల్లి రాజిరెడ్డి, నల్ల చేరాలు, నాగుల సదయ్య, కారోబార్ కిన్నెర శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్ లక్ష్మీబాయి, ఆశా వర్కర్ రజిత, సిబ్బంది రమేష్, సబిత తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ టీబి నోడల్‌పర్సన్‌గా చలపతికి ప్రశంసా

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో టీబి నోడల్ పర్సన్ విధులు నిర్వర్తిస్తున్న ఎం.చలపతి ఉత్తమ టీబి నోడల్ పర్సన్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన టీబీ డే వేడుకల్లో హనుమకొండ డీఎంహెచ్‌ఓ అప్పయ్య, జిల్లా క్షయవ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు సమక్షంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతులమీదుగా చలపతి ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

టీబి ముక్త్ గ్రామ పంచాయతీగా నేరేడుపల్లె

మండలంలోని నేరేడుపల్లి గ్రామం టీబి ముక్తే గ్రామ పంచాయతీగా ఎన్నికకావడంతో సోమవారం వరంగల్లోని కాకతీయ మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాయపురపు రాధిక, ఆశా కార్యకర్త సరితలు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

స్నేహితుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన గిరబోయిన రమణయ్య ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 1989-90 బ్యాచ్ రమణయ్యతో 10వ తరగతి చదువుకున్న తోటి స్నేహితులు రూ. 50వేలు ఎస్‌బీఐ బ్యాంకులో రమణయ్య కూతురు సుస్మిత పేరుపై ఎఫ్‌డీ చేసి సోమవారం బాండ్‌ను రమణయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చల్లా చక్రపాణి బలబద్ర హైమావతిసంతోష్, దాసి రాజేందర్, ప్రసాద్, నాగభూషణం, బట్టు సుధాకర్, మల్లయ్య, రామరాజు, బడుగు సత్యనారాయణ, రమేష్, శ్రీకిషన్ వీరస్వామి బాబు, రవి, ఆనంద కుమార్ ఉన్నారు.

దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆర్టీసీ బస్సు డ్రైవర్, కండక్టర్‌పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఆత్మకూరు ఎస్ఐ పి.తిరుపతి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆర్టీసీ పరకాల డిపో బస్సును విధి నిర్వహణలో భాగంగా డ్రైవర్ ధరంసోత్ సాంబయ్య, కండక్టర్ మార్క రఘుపతిను నిజామాబాద్‌కు వెళ్ళి తిరిగి పరకాలకు వచ్చే క్రమంలో ఆదివారం రాత్రి సుమారు 9:40 గంటల సమయంలో దామెర మండలంలోని ఊరుగొండ వద్ద జాతీయ రహదారి పై కల్వర్టు నిర్మాణం పనులు జరుగుతుండడంతో బస్సు నెమ్మదిగా వెళ్తుండగా ఎదురుగా అజాగ్రత్తగా వస్తున్న కారు ఆర్టీసి బస్సును ఢీ కొట్టింది. వెంటనే బస్సు డ్రైవర్, కండక్టర్ బస్సులో నుండి దిగివచ్చి బస్సును చూస్తుండగా కారును నడుపుతున్న డ్రైవర్ ఆకారపు ప్రశాంత్‌కుమార్ కారులో ఉన్న మిగతా వ్యక్తులు కలిసి డ్రైవర్, కండక్టర్‌లపై దాడి చేశారు. బస్సు డ్రైవర్, కండక్టర్‌ల పై దాడిచేసి, బస్సులో ఉన్న ప్రయాణీకులను భయభ్రాంతులకు గురి చేసిన కా రు డ్రైవర్, అతనికి సహకరించిన వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని పరకాల డీఎం బొడ్డు బాబురావు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

CHANGE OF NAME

I, **VADLAKONDA RUPESH (Old Name)** S/o. Vadlakonda Rambabu, R/o. H.No.3-15,Thimmapur Village, Elkathurthy Mandal, Hanamkonda District, Telangana.

I have changed My name as **VADLAKONDA REYANSH (New Name)** S/o. Vadlakonda Rambabu Hereafter my name known as **VADLAKONDA REYANSH (New Name)** for all future purposes.

కాళేశ్వరముక్తేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.36 లక్షలు : ఈఓ మహేష్

నవతెలంగాణ-కాళేశ్వరం



జయశంకర్-భూపాలపల్లి జిల్లాలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం హుండీ ఆదాయం రూ. 36,87,415 వచ్చినట్లు ఆలయన ఈవో మహేష్ తెలిపారు. సోమవారం ఆలయంలో హుండీలను పర్యవేక్షణాధికారిగా నందనం కవిత సమక్షంలో లెక్కించగా ఆదాయం రూ. 36,87,415 వచ్చినట్లు తెలిపారు. ఈ ఆదాయం 90 రోజులకు ఆదాయం అని తెలిపారు. కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, యూనియన్ బ్యాంక్ సిబ్బంది, దేవస్థానం సిబ్బంది, అన్నమయ్య సేవా ట్రస్ట్ కరీంనగర్ సభ్యులు, శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు కామారెడ్డి, శ్రీ వళ్లి సేవా ట్రస్ట్ కరీంనగర్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలి

భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి



పోలీసులు ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన 21 మంది ఆర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని, ప్రతి కేసుపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలు సమస్యలతో పోలీసు స్టేషన్ వచ్చినప్పుడు తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా చేసినప్పుడే పోలీసులపై నమ్మకం కలుగుతుందని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



టీబీ, చికిత్స పట్ల అవగాహన కల్పించాలి

- డీఎంహెచ్ఓ ఎన్ గోపాలరావు

నవతెలంగాణ - ములుగు

గ్రామస్థాయిలో ప్రజలకు టీబీ వ్యాప్తి, వ్యాధి నిర్ధారణ, వ్యాధికి చికిత్స పట్ల అవగాహన కల్పించాలని డీఎంహెచ్ఓ ఎన్ గోపాలరావు తెలిపారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా ములుగు ప్రధాన ఆస్పత్రి నుండి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, జిల్లా ప్రధాన ఆస్పత్రి సిబ్బందితో కలిసి సోమవారం ర్యాలీ నిర్వహించగా ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ములుగు ప్రధాన ఆస్పత్రి మీటింగ్ హాల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జ్వరం,ఛాతి నొప్పితో కూడిన దగ్గు, తేమడలో రక్తం పడటం, బరువు తగ్గడం, మొదలగు లక్షణాలుంటే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ముందస్తు వ్యాధి నిర్ధారణ చికిత్సతో వ్యాధి వ్యాప్తిని అరికట్టొచ్చన్నారు. జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీష్, జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్ పాల్గొని అవగాహన కల్పించారు. ములుగు జిల్లా ప్రధాన ఆస్పత్రి ఛాతి వైద్య నిపుణురాలు రాధిక, పిల్లల వైద్య నిపుణులు అనిల్, జనరల్ మెడిసిన్ నిపుణుడు ఎం శ్రవణ్‌కుమార్, ఆర్ఎంఓ ప్రేమ్‌సింగ్, రాయినిగూడెం డాక్టర్ ప్రసాద్, డెమో సంపత్,అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు, సామాజిక హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, ప్రోగ్రాం సూపర్వైజర్స్ సురేష్ బాబు, వెంకట్ రెడ్డి, క్షయ వ్యాధి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పుల్లూరి సమ్మయ్య, రాజు, రమేష్, చంద్రమౌళి సూపర్వైజర్స్ దేవేందర్, నిర్మల మేరీ, తదితరులు పాల్గొన్నారు.



టీబీ నిర్మూలనకు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

టీబీ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక ఐడీఓసీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు.అవగాహనతోనే క్షయను నిర్మూలించ గలమని తెలిపారు. సంక్రమిత వ్యాధుల్లో క్షయ ఒకటని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలను హరించేస్తుందని అన్నారు. వ్యాధి సోకిన వారు క్రమం తప్పకుండా ఆరు నెలలు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందని అన్నారు. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించుకోవాలన్నారు. మైక్రోస్కోపీ ఆర్‌పిసిఆర్, సిబి నాట్ పరీక్షలు నిర్వహించడం ద్వారా వ్యాధిని నిర్ధారిస్తారని తెలిపారు. అనంతరం అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఉత్తమ సేవలు అందించిన వారికి అవార్డులు అందించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్షయ వ్యాధి అవగాహన స్టాల్‌ను పరిశీలించారు. డీఎంహెచ్ఓ మధుసూదన్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ ఉమాదేవి, డాక్టర్ శ్రీదేవి, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, డెమో శ్రీదేవి పాల్గొన్నారు.

ప్రజావాణికి వినతులు వెల్లువ

- భూపాలపల్లి జిల్లాలో 42 దరఖాస్తులు
- ములుగు జిల్లాలో 27 దరఖాస్తులు
- డేంజర్ జోన్‌లోని ఇండ్లు సేకరించాలి
- తాగునీటి సమస్యను తీర్చాలి
- బీసీ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి
- కబ్జాలపై చర్యలు తీసుకోవాలి
- ఎస్సారెస్పీ సాగునీరందించాలి
- బాధిత రైతు కుటుంబాలను ఆదుకోవాలి
- బాధితులు, ఆయా సంఘాల వినతి
- కలెక్టర్ కార్యాలయం ముందు రైతుసంఘం నిరసన

జయశంకర్-భూపాలపల్లి, ములుగు జిల్లాలో, మండలాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వినతులు బారీగా వచ్చాయి. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బాధితులు, పలు సంఘాల నేతలు ఆర్జీలు పెట్టుకున్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్యలు, రెవెన్యూ భూమి సమస్యలు, ఇతర శాఖల కార్యాలయాలకు సంబంధించిన సమస్యలు అధికంగా వచ్చాయి. వాటిని పరిశీలించిన అధికారులు సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు.







నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణిలో ప్రజలు చేసిన దరఖాస్తులపై తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మండల, జిల్లా అధికారులను ఆదేశించారు. ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ప్రజావాణికి 42 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వచ్చే సోమవారం ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించబడిన అంశాలపై నివేదిక అందించాలని స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ములుగు : ప్రజావాణి దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్ జి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్‌రావు, ఆర్డీఓ వెంకటేష్‌తో అర్జీలు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణికి మొత్తం 27 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా రెవెన్యూ భూసమస్యలపై 8దరఖాస్తులు, ఇతర శాఖల కార్యాలయాలకు సంబంధించినవి 19 దరఖాస్తులు వచ్చాయి.

ములుగు : వెంకటాపురం మండలం చిరుతపల్లి గ్రామానికి చెందిన ఆత్మహత్య చేసుకున్న యువ రైతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండి గఫూర్ పాషా సోమవారం నాడు ప్రజావాణిలో జిల్లా అధికారులను కోరారు. ఒకే గ్రామానికి చెందిన కచ్చులపు చందర్, లేకం మధు కృష్ణ సింజెంటా, హైటెక్ మొక్కజొన్న సాగులు చేసి దిగుబడులు రాక, లక్షలాది రూపాయలు అప్పులు పాలై ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. నకిలీ విత్తనాలను అంటగట్టిన కంపెనీ ఏజెంట్లపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని, ఆత్మహత్యలకు కారణమైన పై రెండు కంపెనీల నుండి కుటుంబానికి రూ.15లక్షల నష్టపరిహారం అందజేయాలని అన్నారు. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, కుటుంబానికి రెండు ఎకరాలు చొప్పున ప్రభుత్వ భూమి కేటాయించాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గ్యనం వాసు, గొంది రమణయ్య డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, రత్నం ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ సాగునీరు అందించాలి

ములుగు : ములుగు మండలంలోని లక్నవరం ముంపు గ్రామాలైన రాయినిగూడెం, పంచాయత్యలపల్లి, కొత్తూరు, దుబ్బగూడం, పెగడపల్లి, లాలయగూడెం, జగ్గన్న గూడెం, అంకన్న గూడెం, సర్వాపూర్, ఖన్నాయిగూడెం, గ్రామాలకు ఎస్సారెస్పీ సాగునీరు ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీకి వినతిపత్రం అందించారు. రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా మాట్లాడుతూ లోతట్టు గ్రామాలలో సుమారు 4000 ఎకరాల్లో వరి, మొక్కజొన్న సాగు చేయగా పంటలు ఎండి పోయే దశలో ఉన్నాయన్నారు. సుమారు 20 రోజులపాటు లక్నవరం ముంపు గ్రామాల రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. రైతు సంఘం నాయకులు చవిటి నారాయణ, మంకిడి కృష్ణ, ఆగమైన సాంబయ్య, గొంది సాంబయ్య, ఆగబోయిన పోతాయా, కొజ్జా పాపయ్య ,నాగయ్య, డబ్బా కట్ల సాంబయ్య, చెరుకుల రాజు, దానసరి సాంబయ్య, తవిటి సమ్మయ్య, కవిటి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ములుగు : ప్రభుత్వ భూముల కబ్జాలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామ్‌చందర్‌రావు కోరారు. ములుగు జిల్లా ప్రజా దర్బార్‌లో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఆర్డీవో వెంకటేష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండల కేంద్రంలో వెంకటాపురం(జడ్) సర్వేనెంబర్ 69,4/1గల ప్రభుత్వ భూమిని రెవెన్యూ ఉద్యోగి కబ్జా చేశాడన, గతంలో పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. సమగ్ర విచారణ జరిపి కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని చర్యలు తీసుకోవాలని కోరారు. సంఘం వెంకటాపురం మండల అధ్యక్షులు తాటి లక్ష్మణరావు, పూనెం పవన్ కుమార్, పోడెం రాజేష్, కోరం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహదేవపూర్ మండలంలోని బీసీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ కోరింది. మండలంలో జరిగిన ప్రజావాణిలో తాసిల్దార్ రాథోడ్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ రెండుమూడేండ్లుగా సమస్యలు పరిష్కరించాలని విన్నవించినా పట్టించుకోవట్లేదన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

మల్హర్‌రావు : మండల కేంద్రమైన తాడిచెర్ల ఓసీపీ బ్లాక్-1కు డేంజర్ జోన్‌లో ఉన్న ఇండ్లను సేకరించాలని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో తాడిచెర్ల ఎస్సికాలనికి చెందిన భూ నిర్వాసితులు తాండ్ర స్వరూప-మల్లేష్ దంపతులు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతిపత్రాన్ని అందజేశారు. ఓసిపిలో వ్యవసాయ భూములు కోల్పోవడంతో రైతు కూలీలు,మహిళ కూలీలు ఉపాధి లేక చాలా కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. వారికి ఉచితంగా కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చెయ్యాలని, యువతకు ఉచితంగా డ్రైవర్ శిక్షణ ఇప్పించి డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలని కోరారు. వీధి కూడళ్లలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, కాపురం చెరువు సంబంధించిన మట్టితో నిర్మించిన కాలువను సిమెంట్ కాంక్రీట్‌తో నిర్మించాలని కోరారు. తాము ఇచ్చిన అర్జీని జెన్కో, ఏఎమ్మార్ అధికారులకు పంపి సీఎస్ఆర్ నిధులు కేటాయించేలా చూస్తామని, ఇండ్లను త్వరలోనే సేకరిస్తామని కలెక్టర్ తెలిపారు.





మల్హర్‌రావు : మండల కేంద్రమైన తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణిలో తాడిచెర్లలో వారం రోజులుగా ప్రధానంగా తాగునీటి సమస్యపై బీజేపీ నాయకులు అంగజాల సంజీవ్, రాళ్లబండి ప్రశాంత్, అంగజాల రాకేష్ కలిసి ఎంపీడీఓ శ్యాం సుందర్‌కు వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎంపీడీఓ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సమాచారం ఇచ్చి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.



'మిల్లెట్ కౌంటర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ-భూపాలపల్లి

మిల్లెట్ కౌంటర్ ప్రతి రోజు కలెక్టరేట్‌లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ డిఆర్డీఓకు సూచించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మిల్లెట్ (సిరిధాన్యాలు) కౌంటర్‌ను పరిశీలించి ఆయన మాట్లాడారు. ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహించే దిశగా మిల్లెట్ ఉత్పత్తుల వినియోగాన్ని పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. మిల్లెట్స్ వినియోగం వల్ల ఆరోగ్య సంరక్షణకు ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజలు మిల్లెట్ ఉత్పత్తులను సులభంగా తీసుకోవడానికి కలెక్టరేట్ ప్రాంగణంలో నిరంతరంగా ఈ కౌంటర్ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డీఆర్డీఓ నరేష్ పాల్గొన్నారు.

'వాటర్ షెడ్ యాత్రను విజయవంతం చేయాలి'

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈ నెల 29వ తేదీన జిల్లాలో నిర్వహించే వాటర్ షెడ్ యాత్ర ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశమై కలెక్టర్ మాట్లాడారు. వేసవిలో నీటి వినియోగం, భూగర్భ జలాలు పెంపొందించేందుకు ఈ నెల 22న అదిలాబాద్‌లో మొదలైన యాత్ర 29న మన జిల్లాలో కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలోని రేగొండ, పలిమేల, మల్హర్ మండలాల్లోని మండలానికి రెండు గ్రామాల చొప్పున ఈ యాత్రను నిర్వహిస్తామన్నారు. నీటి పరిరక్షణ, సాగునీటి వనరుల పునరుద్ధరణ లక్ష్యంగా ఈ యాత్ర ఉంటుందని ఆయా శాఖల అధికారులు పాల్గొనాలని సూచించారు. నీటి వినియోగంపై ఫోటో ఎగ్జిబిషన్, మహిళ సంఘాల ద్వారా తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన ఉంటుందని, మొక్కలు నాటడం, ఇంకుడు గుంతల నిర్మాణం, పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించాలని తెలిపారు. సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్ హాజరు ప్రకారమే వేతన చెల్లింపులు చేయాలి

నవతెలంగాణ-భూపాలపల్లి

బయోమెట్రిక్ హాజరు ప్రకారమే సిబ్బందికి వేతన చెల్లింపులు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో బయోమెట్రిక్ హాజరు విధానంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగుల సమయ పాలన మరింత క్రమబద్ధంగా ఉండేలా చేయడం కోసం బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేయాలని స్పష్టం చేశారు. అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయాల్లో సిబ్బంది బయోమెట్రిక్ హాజరును పర్యవేక్షించి, విధిగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, విజయ లక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్

నవతెలంగాణ - ములుగు

ఉద్యమకారులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లాల చైతన్య యాత్రలో భాగంగా ములుగు జిల్లాకు రావడం జరిగింది. జిల్లా అధ్యక్షులు మురహరి బిక్షపతి ఆధ్వర్యంలో సోమవారం శ్రీనివాస్ బృందానికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 250 గజాలు స్థలం, పింఛన్, తదితర సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చి సంవత్సరం న్నర గడుస్తున్నా అమలుకు నోచుకోలేదని అన్నారు. వచ్చే నెల 21న హైదరాబాద్‌లో జరిగే ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్‌ను జిల్లా అధ్యక్షులు మురహరి బిక్షపతి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం బిక్షపతి మాట్లాడుతూ ఉద్యమకారుల త్యాగాల మీద పదవులు అనుభవిస్తూ వారిని పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. ఉద్యమకారులకు ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత కల్పించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య, గడ్డమీది భాస్కర్, బోరాల రాజేశ్వర్ రావు,కుంట ఏడుకొండలు,ముంజాల బిక్షపతి, దర్శనాల సంజీవ, సర్దార్ పాషా, నిమ్మగడ్డ నరేందర్, పత్తి గోపాల్ రెడ్డి,యాస పూలమ్మ రెడ్డి సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి పథకాన్ని అమలు చేయాలి


- సీపీఐ జిల్లా కార్యదర్శి కోరిమి రాజ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి జిల్లా జిల్లా కేంద్రంలో సర్వేనెంబర్ 280లో పేదల ఇండ్లకు ఇందిరమ్మ పథకాన్ని అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రావి నారాయణ రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దాదాపు మూడేండ్లుగా ఇండ్లు లేని నిరుపేదలు భగత్‌సింగ్ కాలనీలో గుడిసెలు వేసుకొని పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి పథకం కింద అందరికీ రూ.5లక్షలలు ఇవ్వాలని, ఇంటి నెంబర్, రోడ్లు మంజూరు చేయాలని కోరారు.కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకుండా రాజీవ్ యువ కిరణాలకు గడువు తేదీ ప్రకటించడం వల్ల చాలామంది నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. కొత్త రేషన్ కార్డును మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్‌కుమార్, గురిజలా సుధాకర్ రెడ్డి, నేరెళ్ల జోసెఫ్, యాకుబ్ పాషా,బౌత్ కమలాకర్, ముద్దమల్ల రామకృష్ణ, కరుణాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మినార్‌ల ధ్వంసం కేసులో నిందితుల అరెస్ట్

నవతెలంగాణ-మహాదేవపూర్



మండల కేంద్రంలోని ముస్లిం మైనారిటీలకు సంబంధించిన ఖబ్రస్థాన్ ప్రహరీ మినార్‌లను ధ్వంసం చేసిన కేసులో పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని కాటారం డీఎస్పి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని పోలిస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఆదివారం రాత్రి మినార్లను ధ్వంసం చేశారన్న ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టి మహాదేవపూర్ గ్రామానికి చెందిన నిందితులు నస్పూరి సాగర్ అలియాస్ సాయి, జోడు పవన్‌ను అదుపులోకి తీసుకొని విచారించామని అన్నారు. తాగిన మత్తులో ధ్వంసం చేశామని నేరం అంగీకరించడంతో వారిపై కేసు నమోదు చేసినట్టు చెప్పారు. కేసును చేదించిన మహాదేవపూర్ పోలీసులను డీఎస్పి అభినందించారు. దీనిపై సోషల్ మీడియాలో తప్పుడు వదంతులు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఐపీఎల్ బెట్టింగ్ లకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో సీఐ రామచంద్ర రావు, ఎస్ఐ కె పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘంపై తప్పడు ఆరోపణలు చేస్తే చర్యలు తప్పవు

- తాడ్వాయి పీఏసీఎస్ పాలకవర్గం

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్)పై అసత్య ఆరోపణలు చేస్తే కఠిన చర్యలు తప్పవని పాలకవర్గం హెచ్చరించింది. పాలకవర్గం చైర్మన్ పులి సంపత్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం పీఏసీఎస్ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. రైతుల కోసం నిరంతరం పనిచేసే తాడ్వాయి పీఏసీఎస్‌పై అసత్య ఆరోపణలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు కావాలనే పీఏసీఎస్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తూ, నిరాధార ఫిర్యాదులతో అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల కొందరు డైరెక్టర్‌గా ఉంటూ సహకార సంఘంపై అవాస్తవ ఆరోపణలు చేస్తూ, అధికారులకు తప్పుడు ఫిర్యాదులు అందజేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై గతంలోనే వివరణ ఇచ్చామని, విచారణకూ సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. తాజాగా, కమిషన్ డబ్బులు వాడుకున్నా మంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని, ఇది పూర్తిగా అవాస్తవం అన్నారు. తప్పుడు ప్రచారాల కారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారని, పాలకవర్గ సభ్యుల మనోభావాలు దెబ్బతింటున్నాయని అన్నారు. తీరు మార్చుకోకుంటే న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ పులి సంపత్‌గౌడ్, పాలకవర్గ సభ్యులు లింగాచారి, యానాలసి రెడ్డితో పాటు పాలక మండలి మహిళా సభ్యులు, పాలకవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

యువత భగత్‌సింగ్ ఆశయాలు కొనాసాగించాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

భగత్ సింగ్ ఆశయ సాధన కోసం యువత నడుంబిగించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం విప్లవ వీరుడు స్వతంత్ర పోరాట నాయకులు షహీద్ భగత్ సింగ్ 94వ వర్ధంతి సభను పస్రాలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం భగత్‌సింగ్, సుక్‌దేవ్, రాజ్‌గురు పోరాడారని గుర్తు చేశారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించిన దీరులని కొనియాడారు. దేశం కోసం దేశ ప్రజల విముక్తి కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉరికంభం ఎక్కారని పేర్కొన్నారు. ఆర్థిక అసమానతలు లేని సమాజం నెలకొల్పబడాలని కలలుగన్నారని అన్నారు. ఏ లక్ష్యం కోసం పని చేశారో ఆ లక్ష్యాన్ని నేటి పాలకులు తుంగలో తొక్కి కులమతాల మధ్య చిచ్చు పెడుతూ భారత ప్రజలని అధోగతి పాలు చేసారని అన్నారు. దేశ అభివృద్ధిలో యూవత భాగస్వామ్యం కావాలని, విద్య ఉపాధి హక్కుల కోసం పోరాడాలని కోరారు. భగత్‌సింగ్ రాజ్‌గురు, సుక్‌దేవ్‌ల స్ఫూర్తితో ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మరో స్వతంత్ర పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు, ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి కొట్టే కృష్ణారావు, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి పిట్టల అరుణ్, మండల కమిటీ సభ్యులు సామ మహేష్ , కందుల శ్రావణ్, చిన్నపల్లి అశోక్, కడారి అశోక్, సిరిపల్లి జీవన్, భాను ప్రసాద్, పాసి కంటి గణేష్, మొగిలి, పురుషోత్తంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



100 ఫీట్ల రోడ్డు విస్తరణకు నోటీసులు జారీ

- వారం రోజుల్లో మార్కింగ్ భవనాలను తొలగించాలని ఆదేశాలు

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రంలోని ప్రధాన రహదారి విస్తరణకు 100 ఫీట్ల రోడ్డు వెడల్పు,సెంట్రల్ లైటింగ్ పనులు కొనసాగించేందుకు వీలుగా సోమవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారికి ఇరువైపులా 100 ఫీట్ల లోపు ఉన్న భవన యజమానులకు నోటీసులను అందజేశారు. వారం రోజుల్లోపు మార్కింగ్ చేసిన ప్రదేశం లోపు అక్రమంగా ఉన్న భవన నిర్మాణాలు, వస్తువులను తొలగించకుంటే జీపీ సిబ్బంది ద్వారా తొలగిస్తామని, అందుకు అయ్యే ఖర్చును సంబంధిత యజమానులు భరించాల్సి ఉంటుందని నోటీసులో పేర్కొన్నారు. కొన్ని సంవత్సరాలుగా గ్రహణం పట్టిన మండల కేంద్రం 100 ఫీట్ల రోడ్డు విస్తరణకు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవతో మండలాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నుండి కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులు తీసుకువచ్చి పెద్ద ఎత్తున అభివ ద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారు. అంతర్గత సీసీ రోడ్లు,ఆయకట్టు రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తుండటంతో మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత డిసెంబర్ 6న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు రూ.18కోట్లు మంజూరు చేయగా మార్చి మొదటి వారంలో ఆర్ అండ్‌బి, గ్రామపంచాయతీ అధికారులు కలిసి సంయుక్తంగా రోడ్డు విస్తరణ పనులకు మార్కింగ్ చేశారు. సోమవారం సంబంధిత భవన యజమానులకు నోటీసులు జారీ చేయడంతో స్థానిక ఎమ్మెల్యే కచ్చితంగా 100 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేస్తారన్న నమ్మకం కలిగిందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కళ్యాణ పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

'భక్తుల ఇంటికి భద్రాద్రి తలంబ్రాలు' అనే నినాదంతో జనగామ ఆర్టీసీ డిపో లాజిస్టిక్ (కార్గో) ద్వారా భక్తుల ఇంటికే శ్రీ సీతారాముల కళ్యాణం తలంబ్రాలను రూ.151లకే అందించుటకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణ పోస్టర్ ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ ఆవిష్కరించారు. భక్తులు జనగామ బస్టాండ్ ఆవరణలో ఉన్న కార్గో లాజిస్టిక్ ద్వారా బుక్ చేసుకొనుటకు, మరిన్ని వివరాలకు 9154298762 ను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎస్.స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

- వ్యకాసం మండల అధ్యక్షులు ఇంజ ఎల్లయ్య

నవతెలంగాణ-బచ్చన్నపేట



ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఇంజ ఎల్లయ్య అన్నారు. మండలంలోని పోచన్నపేటలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడుతూ వేసవికాలంలో కూలీలకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా రోజుకు కనీస వేతనం రూ.600 ఇవ్వాలన్నారు. పని ప్రదేశంలో టెంట్లు, మంచినీటి సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలన్నారు. ఎండ వేడిమితో కూలీలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. పనిచేసిన 15 రోజుల్లో కూలీలకు వేతనాలు ఇవ్వాలని, వెంటనే అధికారులు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. లేనిచో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కూలీలను సమీకరించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.

నేడు సిద్దేశ్వర ఆలయం హుండీ లెక్కింపు

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొడవటూర్ సిద్దేశ్వర ఆలయ హుండీ లెక్కింపు నేడు జరపనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి చింతం వంశీ తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే లెక్కింపు కార్యక్రమంలో నల్లగొండ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ అధికారిగా వస్తారని తెలిపారు. సంబంధిత అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

నేడు పాలకుర్తిలో ఉచిత కంటి వైద్య పరీక్షలు

నవతెలంగాణ-పాలకుర్తి

నేడు మంగళవారం పాలకుర్తి గ్రామపంచాయతీలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని పాలకుర్తి వైద్యాధికారి సిద్ధార్థ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకారంతో పాలకుర్తిలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. కంటి ఆపరేషన్ ఉన్నవారికి పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సిద్ధార్థ రెడ్డి తెలిపారు.

ఈనెల 31 వరకు ప్లాట్ల క్రమబద్ధీకరణ : ఎంపీడీఓ

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి పట్టణ తో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు కొనుగోలు చేసిన ఇళ్ల స్థలాలను లే అవుట్ క్రమబద్ధీకరణకు ఈనెల 31 చివరి తేదీ అని ఎంపీడీవో రాములు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇళ్లస్థలాల క్రమబద్ధీకరణ కోసం గ్రామాల వారీగా ప్రభుత్వం జాబితాను అందజేసిందని తెలిపారు. ఈనెల 31 వరకు ఇళ్ల స్థలాలను క్రమబద్ధీకరించుకునే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం 25శాతం ఫీజు తగ్గిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ప్లాట్ల యజమానులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని సూచించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సీపీని కలిసిన నాయకులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను సోమవారం బీఎస్పీ జిల్లా అధ్యక్షులు నాగరాజు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అధ్యక్షులు జలగం ప్రవీణ్ మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణ అందరి బాధ్యత

- భూగర్భజల పెంపుకై.. ప్రతీ నీటి బొట్టును ఒడిసిపట్టాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

వాన నీటిని సంరక్షించి భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యంగా పని చేయాలని, నీటి సంరక్షణ అందరి బాధ్యతని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. సోమవారం మండలంలోని తాటికొండ, మీదికొండ గ్రామంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివద్ధి శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి కషి సించాయి యోజన ద్వారా వాటర్ షెడ్ యాత్రను కలెక్టర్ ప్రారంభించారు. సోమవారం మండలంలోని తాటికొండలో ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో 21 జిల్లాల వారీగా 35 ప్రాజెక్టుల ద్వారా మొత్తం 248గ్రామాల్లో వాటర్‌షెడ్ ఏర్పాటు చేశారన్నారు. మొదటిగా మండలంలోని తాటికొండ గ్రామం ఎంపికైందన్నారు. నీటిని వథా కానివ్వకుండా ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. భూమిలోకి ఇంకగా మిగిలిన వర్షపు నీటిని నిల్వ చేసేందుకు గాను, చెక్ డ్యామ్స్, రాతి డ్యామ్స్, ఊటకుంటల ద్వారా భూగర్భ జల మట్టాన్ని పెంచడంతో సాగుకు నీరు అందుతుందని పేర్కొన్నారు. పచ్చదనం, నీటిని రక్షించే సామర్థ్యాన్ని పెంచేందుకు భూసార, నీటి సంరక్షణ పనులకు ఈపథకం ద్వారా పండ్ల తోటల పెంపకం, అడవి మొక్కల పెంపకం వంటి వాటిని ఉపాధి హామీ పథకం కింద పనులను అదనంగా తాటికొండ గ్రామానికి మంజూరు చేస్తామన్నారు. ఉపాధి హామీ పథకం పనులు గ్రామాల్లో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

వాటర్ షెడ్ పథకంలో భాగంగా రూ.50 వేల రుణ సదుపాయాన్ని స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందిస్తోందని, ఈ రుణ సౌకర్యాన్ని ఉపాధి కల్పన పనులకు చేపట్టాలని సూచించారు. వేసవి కాలంలో ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఎండ దెబ్బ తగలకుండా ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్త చర్యలను పాటించాలన్నారు. అనంతరం వాటర్ షెడ్ మార్గదర్శకులను శాలువాతో సత్కరించి, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈకార్యక్రమంలో డీఆర్డీఓ వసంత, జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్, డివైఎస్ఓ వెంకట్ రెడ్డి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ విజయశ్రీ, మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, మాజీప్రజా ప్రతినిధులు నాగరబోయిన యాదగిరి, నాగరబోయిన శ్రీరాములు, గొడుగు సంజీవ, ఎంపీఓ నర్సింగరావు, ఏపీఓ ప్రేమయ్య, పంచాయితీ కార్యదర్శి సత్యం, టీఏ జాంబ, తదితరులు పాల్గొన్నారు.

కుందారం పాఠశాలను సందర్శించిన పరిశీలకులు

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలంలోని కుందారం గ్రామంలో ఎస్‌సీఈఆర్‌టీ పరిశీలకులు సయ్యద్ మతిన్‌అహ్మద్ సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌టిఇ యాక్టును అనుసరించి తప్పనిసరిగా బాలల హక్కులను వారి రక్షణ కొరకు తయారుచేసిన చట్టాలను తరగతి గదిలో గోడలపై ప్రదర్శించాలని లెర్నింగ్ అవుట్ కంసుని కూడా తప్పనిసరిగా ప్రదర్శించాలని బోధనలో భాగంగా తప్పనిసరిగా టీఎల్ఎంను ఉపయోగించాలని విద్యార్థులను న్యూనాతాభావం నుంచి ఉన్నత స్థానానికి ఎదిగేలా ప్రోత్సహించాలని ఉన్నత లక్ష్యాలు చేరుకునేలా మార్గదర్శనం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిసిడివో గౌసియా, పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు బందోజు శ్రీనివాసచారి, రజిత, రమాదేవి, వెంకటేశ్వర్లు, వి.శ్రీనివాసచారి, బి.రాములు, సుధారాణి, రజిని, సిద్ధార్థ, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. ఈ సందర్భంగా 66 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఘనపూర్ (స్టేషన్) మండలం, స్థానికంగా నివాసం ఉంటున్న కె.రాజు రెవెన్యూ శాఖకు సంబంధించి తన 2-06 గుంటల వ్యవసాయ భూమి పక్కన వాల్టా చట్టం-2004కు విరుద్ధంగా బోరు వేసి, తమ బోరును నడవకుండా చేసినందున వారిపై తగు చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేశారు. శివునిపల్లి గ్రామం, ఘనపూర్ (స్టేషన్) మండలానికి చెందిన కటకం వెంకట శ్రీధర్, తన ఇరవై ఒక్క గుంటల భూమి నందు అక్రమ ఇంటి నిర్మాణాన్ని నిలుపుదల చేయుట గురించి దరఖాస్తు చేశారు. ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గం, స్థానికంగా నివాసం ఉంటున్న చింతకుంట నరసింహారెడ్డి, తన నాలుగు గుంటల భూమి 2008లో ఘనపూర్ (స్టేషన్) లోని రిజర్వాయర్‌లో భూసేకరణలో తీసుకోగా, అందుకుగాను రూ. 9,52,768 నష్ట పరిహారం వచ్చాయని, వాటిని తాను తీసుకోలేదని, ఆ డబ్బులను ఫార్మ్-ఈ ద్వారా సరెండర్ చేశారని, కావున తన సమస్యను పరిష్కరించి డబ్బులను ఇప్పించుటకు అర్జీ ద్వారా కోరారు. నాగారంగ్రామం, లింగాల ఘనపురం మండలానికి చెందిన కెమిడి రమేష్, తమ పది గుంటల భూమి కాలువ కింద కూలిపోవడం జరిగినందున ఎటువంటి నష్ట పరిహారం పొందలేదని, కావున నష్ట పరిహారం అందించగలరని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం సమర్పించనైనది. కోలుకొండ గ్రామం, దేవరుప్పుల మండలానికి చెందిన జూకంటి ఐలయ్య, తన 3.04 గుంటల భూమికి సంబంధించిన పట్టా పాసు బుక్కులు మంజూరు అయ్యాయని, వాటిని జారీ చేయుట కోరుతూ దరఖాస్తును సమర్పించారు.

అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, అప్పటికప్పుడు దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మండలాల స్థాయిలో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని, పెండింగ్ లో లేకుండా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సరైన విధంగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా విస్తత ప్రచారం చేపట్టాలని సూచించారు. అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేసి, ఈ నెల 31 లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే తాగునీటి ఎద్దడి నివారణకు ప్రణాళికాబద్ధంగా వేసవి కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఎంపిక చేసిన 12 గ్రామాల్లో మార్కింగ్‌ను త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఖజానాను ఖాళీ చేసిన గ్రామ పంచాయతీ కార్యదర్శి

- రూ.3 కోట్లకు పైగా పంచాయతీ నిధులు పక్కదారి
- కలెక్టర్‌కు అందిన ఫిర్యాదు
- విచారణకు డీఎల్‌పీఓను ఆదేశించిన డీపీఓ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే చేతివాటం చూపించడంలో నిష్ణాతుడని పేరు ఉన్న ఓ గ్రామ కార్యదర్శి ఈసారి ఏకంగా ఏనుగు కుంభస్థలాన్నే కొల్లగొట్టాడు. గ్రామపంచాయతీ ఖజానాను ఖాళీ చేశాడు. దాదాపు రూ.3 కోట్లకు పైగా నిధులను పక్కదారిలో మళ్లించి తన జేబు నింపుకున్నాడు. ఉపాధిహామీ నిధులు, టీఎస్ బీపాస్ అకౌంట్ నిధులు, గ్రామపంచాయతీకి వచ్చే కిరాయిలు ఇలా ఎలా పడితే అలా నిధులను దోచేసి సవ్యసాచిని మరిపించాడు. ఆలస్యంగా అయినా అతడు చేసిన ఘనత గురించి జిల్లా కేంద్రానికి సమాచారం చేరింది. కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ కు ఉమారాణి అనే మహిళ ఫిబ్రవరి 21న్ ఫిర్యాదు చేసింది. ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై విచారణ చేసి నివేదిక ఇవ్వాలంటూ జిల్లా పంచాయతీ అధికారి స్వరూప డిఎల్‌పిఓ వెంకటరెడ్డిని ఆదేశించగా విచారణ కొనసాగుతోంది. జిల్లాలోని స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలోని శివునిపల్లి గ్రామపంచాయతీలో భారీ అవినీతి జరిగింది. గతంలోనే పలుమార్లు సస్పెన్షన్‌కు గురైన తిరునగరి శ్రీకాంత్ అక్కడ ఇంచార్జి గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాడు. దాదాపు కొన్ని నెలలుగా ఆయన పంచాయతీ నిధులను కొల్లగొట్టడంలో నిమగ్నమయ్యాడు. శివునిపల్లి గ్రామ పంచాయితీ ఆర్థిక వనరులు అనేకం ఉన్న పంచాయతీ. ఏటాలక్షలాదిరూపాయలు వివిధ మార్గాల్లో రావడంతో పాటు ప్రభుత్వం నుండి కూడా కోట్లాది రూపాయల నిధులు అందుతున్నాయి. గ్రామపంచాయతీకి వచ్చే మడిగల కిరాయిలో దాదాపు 10 లక్షలు కార్యదర్శి సొంత ఖాతాకు మళ్లించుకున్నట్లు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. జనవరి 3న లక్ష రూపాయలు, ఫిబ్రవరి 5న 40 వేలు, ఇలా ప్రత్యేక అధికారి సంతకాన్ని ఫోర్జరీ కూడా చేసినట్లు ఫిర్యాదు చేశారు. టిఎస్‌బిపాస్ అకౌంట్ నుండి గత ఏడాది ఆగస్టులో రూ.3,73,000లు, ఈ ఏడాది ఫిబ్రవరిలో రూ.75 వేలు, ఆగస్టులో రూ.2,44,000లు కార్యదర్శి డ్రా చేశారు. ఈజీఎస్ నిధులనుండి రూ.10లక్షలు ఇలా గ్రామ పంచా యతీ నిధులు వివిధ సందర్భాల్లో రూ.1కోటి 75లక్షల డబ్బులను తన సొంత ఖాతాకు అక్రమంగా మళ్లించుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఇంకా కాంట్రాక్టర్ల పేరుతో నిధులను వారి ఖాతాలకు మళ్లించారు. శివునిపల్లి గ్రామంతో సంబంధం లేని వ్యక్తులకు కాంట్రాక్టులు అప్పగించి నిధులను కాజేశాడు. అంతే కాకుండా రష్యాలో ఎంబీబీఎస్ చదువుతున్న తన కుమారుని ఖాతాకు కూడా డబ్బులను బదిలీచేశాడు. స్టేషన్‌ఘనపూర్, శివునిపల్లి, చాగల్లు గ్రామాలను కలిపి ఇటీవల మున్సిపాలిటీగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. మున్సిపాలిటీగా మారితే పంచాయతీ ఖాతాల్లో ఉన్న నిధులన్నీ మున్సిపాలిటీ ఖాతాలోకి బదిలీ అవుతాయనే ఉద్దేశంతో ఇలా అధికారులకు సమాచారం లేకుండా అక్రమ మార్గంలో డబ్బులను డ్రా చేసినట్లు చర్చ జరుగుతుంది. అయితే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న తిరునగరి శ్రీకాంత్ గతంలో జనగామ, కొడకండ్ల, రఘునాథపల్లి, కంచనపల్లి పంచాయతీల్లో పనిచేసినకాలంలో సస్పెన్షన్‌కు గురైన విషయం గమనార్హం.

విచారణకు ఆదేశించాం : డిపిఓ స్వరూప

కే.ఉమారాణి అనే మహిళ ఫిబ్రవరి 21న కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిబ్రవరి 28న డి ఎల్ పి ఓ వెంకటొరెడ్డిని విచారణ చేసి నివేదిక అందజేయవలసిందిగా ఆదేశించాం. విచారణ కొనసాగుతోంది.

విచారణ చేస్తున్నాం, నివేదిక డిపిఓకు అందజేస్తాం : డీఎల్‌పీఓ వెంకట్ రెడ్డి

తిరునగరి శ్రీకాంత్ అనే శివునిపల్లి గ్రామ ఇన్చార్జి కార్యదర్శి పై అందిన ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారుల ఆదేశాలతో విచారణ కొనసాగిస్తున్నాం. విచారణ ముగిసిన అనంతరం నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి అందజేస్తా. విచారణ అధికారిగా వివరాలు వెల్లడించలేను.

విచారణలో నిజా నిజాలు తెలుస్తాయి : టి.శ్రీకాంత్, శివునిపల్లి ఇన్చార్జి గ్రామ కార్యదర్శి

అధికారులు విచారణ చేస్తున్నారు. నేను ఎలాంటి తప్పు చేయలేదు. నిజానిజాలు విచారణలో తేలుతాయి.

క్యూటీక్యూ రెస్టారెంట్ పై చర్యలు తీసుకోవాలి : సీపీఐ(ఎం)

- హోటల్‌లో పరిశుభ్రత పాటించడం లేదని కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-జనగామ

బొద్దింకలతో భోజనం పెడుతూ పరిశుభ్రత పాటించని క్యూటీక్యూ రెస్టారెంట్ పై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) పట్టణ కమిటి సభ్యుడు బొట్ల శ్రావణ్ డిమాండ్ చేశారు. ఫోటోల ఆధారాలతో సీపీఐ (ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంబంధిత రెస్టారెంట్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బొట్ల శ్రావణ్ మాట్లాడు తూ జిల్లాలో ప్రధానంగా జనగామ పట్టణంలోని రెస్టారెంట్లు హోటల్స్‌లో పరిశుభ్రత పాటించడం లేదన్నారు. ఈనెల 20న గురువారం పట్టణంలోనే క్యూటిక్యూ రెస్టారెంట్ లో వినియోగదారులు బిర్యాని తింటుండగా బొద్దింక రావటం వలన మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్, ఫుడ్ ఇన్స్పెక్టర్‌లకు సమాచారం అందించగా వచ్చి తనిఖీలు చేశారన్నారు. తనిఖీ చేసి బొద్దింక వచ్చింది వాస్తవమేనని ప్రాథమికంగా నిర్ధారించుకొని సంబంధిత రెస్టారెంట్‌ను సీజ్ చేసి జరిమానా వేశారని తెలిపారు.

కానీ ఫుడ్‌ఇన్స్పెక్టర్ ఎటువంటి సాంపిల్ తీసుకుని వెళ్లకుండా నామమాత్రంగా జరిమాన వేయటం సరికాదన్నారు. నామమాత్రంగా జరిమానా చెల్లించిన రెస్టారెంట్ యజమాని మరుసటి రోజు తెల్లారి తెరవడం మున్సిపల్ అధికారులు ఫుడ్ ఇన్స్పెక్టర్ లోపాయికారి విధానాలే కారణమన్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేసి సంబంధిత రెస్టారెంట్ పై చర్యలు తీసుకోకుండా సంబంధిత అధికారులు వ్యవహరించడం పట్ల ప్రజలు పలు విధాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. అలాగే పట్టణంలోని అనేక రెస్టారెంట్లు, హోటల్స్‌లలో పరిశుభ్రత పాటించడం లేదన్నారు. ఈ విషయంపై స్పందించి సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ పార్టీ నాయకులు వేముల రవీందర్, సురేష్, సుధాకర్, యాదగిరి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బాణాపురం బైపాస్ రోడ్డుపై అండర్‌పాస్ బ్రిడ్జిని నిర్మించాలి

నవతెలంగాణ-జనగామ

బాణాపురం బైపాస్ రోడ్డుపై అండర్ ప్రాస్ బ్రిడ్జిని నిర్మించాలని ఐద్వా మహిళా సంఘం పట్టణ నాయకురాలు బత్తుల అరుణ డిమాండ్ చేశారు. అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని బాణాపురం సమీపంలో గత కొద్ది రోజులుగా సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగుతు న్నాయి. సోమవారం 59వ రోజు ఐద్వా మహిళా సంఘం పట్టణ నాయకురాలు బత్తుల అరుణ దండవేసి నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ దీక్షలో సిపిఎం శాఖ కార్యదర్శి లింగాల సుగుణ శిధిరాల ఉపేందర్ బూడిది రాజ్యలక్ష్మి మహేశ్వరం అఖిల కొంపెల్లి యాదమ్మ తదితరులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ ఈ దారి గుండా జనగామ పట్టణానికి ప్రతిరోజు వందలాదిగా ప్రజలు పనుల కోసం వెళ్లి వస్తుంటారు అన్నారు. ప్రధానంగా మహిళలు పేద బడుగు బలహీన వర్గానికి చెందిన ప్రజలు పనులు పూర్తి చేసుకుని రాత్రి సమయంలో తిరిగి గ్రామాలకు చేరుకుంటారని అన్నారు. బైపాస్ మీదుగా అండర్ ప్రాస్ బ్రిడ్జి నిర్మించకపోతే అనేక ప్రమాదాలు వాటిల్లుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అండర్ ప్రాస్ బ్రిడ్జి నిర్మించేంతవరకు మహిళలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆమె హెచ్చరించారు. ప్రభుత్వం మరియు అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఎంపీ, అధికారులు స్పందించి అండర్ పాస్ బ్రిడ్జి తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ విషయం ఇప్పటికే ఉన్నత అధికారుల, రాజకీయ పార్టీల దష్టికి తీసుకుపోవడం జరిగింది అని తెలిపారు. అండర్ పాస్ గురించి నిర్మాణం కోసం అన్ని పార్టీలను కలుపుకొని ఇక్కడ పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తాం అన్నారు.

క్షయ నిర్మూలన సామాజిక బాధ్యత

- అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

క్షయ నిర్మూలన సామాజిక బాధ్యత అని, ప్రతి ఒక్కరు దని నిర్మూలనకు కషి చేయాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం క్షయ చాంపియన్ (క్షయ నుంచి విముక్తి పొందిన వారు) ఆశాలు, క్షయ నిర్మూలన కొరకు పనిచేస్తున్న సిబ్బంది, సమావేశ మందిరంలో హాజరైన సాధారణ ప్రజలను ఉద్దేశించి పింకేష్ కుమార్ మాట్లాడుతూ క్షయ అనేది టీబీ రోగి నుంచి మరొకరికి వ్యాప్తి చెందే జబ్బు కాబట్టి క్షయ కార్యక్రమంలో పనిచేస్తున్న సిబ్బంది అందరూ క్షయపై అవగాహన ప్రజలకు కల్పించాలని, క్షయ నిర్మూలన ఒక సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు తీసుకోవాలని అలా ప్రతి ఒక్కరు కృషి చేస్తేనే క్షయ నిర్మూలన అనుకున్న లక్ష్యం మేరకు సిద్ధిస్తుందని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మల్లిఖార్జున్ రావు మాట్లాడుతూ ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు, 1051 కేసులు నమోదు కావడం జరిగిందని నిర్దేశిత లక్ష్యం 96శాతం చేరుకోవడం జరిగిందని సూచించారు.

అలాగే క్షయ నయమగు శాతం 91శాతంతో రాష్ట్ర స్థాయిలో జిల్లా 15వ స్థానంలో ఉండడం జరిగింది. ప్రపంచంలో ఉన్న క్షయ కేసుల్లో 26శాతం భారత దేశంలో ఉన్నందున మనందరం ఎక్కువ కష్టపడి క్షయ నిర్మూలనకు కషి చే యాలని సూచించారు. దేశంలో 11వ స్థానంలో ఉందని సూచించారు. క్షయ తొలి దశ లోనే గుర్తించినట్లయితే నివారణ తో పాటు వ్యాధి నియంత్రణ సులభతరం అవుతుందని సూచించారు. క్షయ అనుమానిత రోగులను గుర్తించే సౌకర్యం ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో మరియు జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేయడం జరిగిందని దీన్ని అనుమానిత రోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెండు గంటల్లోనే టిబిని గుర్తించే పరికరాలు జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేయడం జరిగిందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టిబి రోగులకు పౌష్టికాహార నిమిత్తం నెలకు రూ.1000లు చొప్పున చికిత్స పూర్తయ్యే వరకు ఇవ్వడం జరుగుతుందని అలాగే మందులు కూడా పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని సూచించారు. గత సంవత్సరం లో టిబిగా గుర్తించిన రోగులకు 1051కి గాను 525 మందికి రూ.1000లు చొప్పున అందించడం జరిగిందని మిగతా వారికి త్వరలోనే అందించడం జరుగుతుందని సూచించారు. క్షయ రహిత గ్రామ పంచాయతి కార్యక్రమములో భాగంగా జిల్లాలో గుర్తించిన 9 గ్రామ పంచాయితీల్లో (1) తమ్మడపల్లి, (2) కన్నెబోయిన గూడెం, (3) చీటూర్, (4) రాంభోజి గూడెం, (5) పాకాల, (6) తిరుమలగిరి, (7) అక్కపల్లి గూడెం, (8) జిబ్లేగూడెం మరియు (9) వెంకటేశ్వరపల్లి.

ఈ గ్రామాల్లో ఉదతంగా కార్యక్రమాలు నిర్వహించి క్షయ రహిత గ్రామాలుగా గుర్తించే కార్యక్రమం మొదలవ్వడం జరిగినది. కార్యక్రమ అనంతరం క్షయ నిర్మూలన కొరకు ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు, టిబి చాంపియన్ కు, ఆశా కార్యకర్తకు ప్రశంసా పత్రంతో పాటు జ్ఞాపికలు అందజేయడం జరిగినది. అంతకు ముందు ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యములో స్థానిక చౌరస్తా వద్ద అదనపు కలెక్టర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. క్షయ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత, క్షయ అంతం మనందరి పంతం, క్షయ నివారణ మందులతో సాధ్యం తదితర నినాదాలతో ర్యాలీ కలెక్టరేట్ కు చేరుకుంది.

మెడికల్ కాలేజీ, హాస్టల్ ఎంసిహెచ్ హాస్పిటల్ వర్కర్‌లకు వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు



నవతెలంగాణ-జనగామ

జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీ, హాస్టల్,ఎంసీహెచ్ ఆసుపత్రి వర్కర్లకు వేతనాలు అందక అవస్థలు పడుతున్నారని వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రిజ్వాన్‌బాషాషేక్ కు ఎంసీహెచ్ హాస్పిటల్ మెడికల్ కాలేజ్ హాస్టల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై స్పందించిన జిల్లా కలెక్టర్ పెండింగ్ వేతనాలు త్వరగా వచ్చేలా చూస్తానని అలాగే పాత కాంట్రాక్టర్ స్థానంలో కొత్త కాంట్రాక్టర్‌ను త్వరగా ఏర్పాటు చేసి కార్మికులకు ఇబ్బందులు లేకుండా రెగ్యులర్గా వేతనాలు అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మెడికల్ కళాశాల, హాస్టల్ వర్కర్లకు గత ఐదు నెలల నుండి వేతనాలు ఇవ్వలేదని, ఎంసిహెచ్ హాస్పిటల్ వర్కర్స్ కు రెండు నెలల నుండి వేతనాలు ఇవ్వకపోవడంతో కార్మికుల ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి ఎంసిఎచ్ హాస్పిటల్ మెడికల్ కాలేజీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యో కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే నేరుగా వారి అకౌంట్లో కనీస వేతనం నెలకు రూ. 26,000 వేయాలని అన్నారు. చాలీచాలని వేతనాలతో మెడికల్ కాలేజీ, హాస్టల్, ఎం సి హెచ్ హాస్పిటల్ కార్మికులు పనిచేస్తున్నారన్నారు. ఐదు నెలల నుండి వేతనాలు రాకపోవడంతో రవాణా చార్జీలకు, కుటుంబ పోషణకు అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు. ఇప్పటికైనా వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని, గత పది నెలల నుండి పీఎఫ్ ఈఎస్ఐ డబ్బులు వారి బ్యాంకు ఖాతాలో జమ కాలేదని వెంటనే డబ్బులు జమ చేయాలని కోరారు. ప్రమాద బీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఏనుగుల రఘు, గండి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కేమిడి కనకరాజుకు డాక్టరేట్

నవతెలంగాణ-బచ్చన్నపేట



కళా సంపాదకుడిగా అనునిత్యం పాటకుడిగా పాటుపడు తూ అందిస్తున్న సేవలకు గాను గౌరవ డాక్టరేట్ పురస్కారం యునైటెడ్ నేషన్-ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ వారి సౌజన్యంతో తమిళనాడు రాష్ట్రం పాండిచ్చేరిలో జరిగిన కార్యక్ర మంలో గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకున్నందుకుగాను పలువురు అభినం దించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
మంగళవారం మార్చి 25, 2025
www.navatelangana.com

26న ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

నవతెలంగాణ-మరిపెడ

తానంచర్ల గ్రామంలో ఈ నెల 26న ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాన్ని ఉపయోగించుకోవాలని ప్రగతి సేవా సమితి మహబూబాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశు రాములు కోరారు. ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ ఆదేశానుసారం ఉచిత కంటి ఆపరేషన్ ప్రోగ్రాంకు వారం



రోజులుగా మండల కో ఆర్డినేటర్ జినక సువార్త తన సిబ్బందితో క్యాంపియన్ చేస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం మండలంలోని తానంచర్ల గ్రామపంచయతీ ఆవరణలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రగతి సేవా సమితి మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినక సువార్త, తానంచర్ల ఏరియా కో ఆర్డినేటర్ తప్పెట్ల సతీష్ , అబ్బాయిపాలెం కో ఆర్డినేటర్ జినక కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష కేంద్రం పరిశీలన

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని సోమవారం డీఈవో రవీందర్‌రెడ్డి, సీఐ రవికుమార్ పరిశీలించారు. పరీక్షా గదులను తనిఖీ చేశారు. గదులలో వెంటిలేషన్, తాగునీటి వసతి సక్రమంగా ఉండేలా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి



అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలను సెంటర్ సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఓ దేవేంద్ర చారి, ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

28నుంచి క్రీడా పాఠశాల ఎంపికలు

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా గిరిజన బాలుర విద్యార్థులకు మార్చి 12నుండి 16వరకు 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు వరకు వివిధ జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్స్‌లో పాల్గొనే విద్యార్థులకు, ఫైనల్ సెలెక్షన్స్ ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు మహబూబాబాద్ జిల్లా పాకాల కొత్తగూడలోని మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లో నిర్వహించబడుతుందని జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి దేశీరాం నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లో ఖాళీగా ఉన్న సీట్లు

5వ తరగతిలో 40 సీట్లు, 6వ తరగతిలో 8 సీట్లు, 7వ తరగతిలో 6సీట్లు, 8వ తరగతిలో 4 సీట్లు, 9వ తరగతిలో 6సీట్లు, 10వ తరగతిలో 16 సీట్లు ఉన్నాయని, ఈ ఖాళీలను బ్యాటరీ టెస్ట్ ద్వారా నింపబడునని, కావున ఈ అవకాశాన్ని గిరిజన విద్యార్థులు వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సదస్సు

నవతెలంగాణ-తొర్రూరు

వేసవిలో ఎండ వేడిమిని తట్టుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశంపై సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యులిత మాట్లాడుతూ ముఖ్యంగా వేసవిలో తేలికైన లేత రంగు, వదులుగా ఉండే కాటన్ దుస్తులను ధరించాలని, ఎండలో



బయటికి వెళ్లినప్పుడు రక్షణ కళ్లజోళ్లు, గొడుగు, టోపీ, బూట్లు, లేదా చెప్పులు వేసుకోవాలని సూచించారు. ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నప్పుడు దూర ప్రయాణాలను వాయిదా వేసుకోవాలన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం మూడు గంటల మధ్య బయటికి పని చేయడానికి వెళ్లకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నందన, డాక్టర్ ప్రియాంక, సూపర్ వైసర్లు కమల,జయమని, మేరీ, సుందరి, తోరూరు, పెద్ద వంగర రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, తొర్రూరు మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభం

కాసారం నుంచి విడిపోయిన 11కేవీ లైన్

ఓ ఇంటి నుంచి వచ్చిన సర్వీస్ వైరే ఆధారం

పదిరోజులనా పట్టించుకోని విద్యుత్ అధికారులు

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని భూక్య తండాకు మౌలిక వసతుల గండం పట్టుకుంది. ఇది చాలదు అన్నట్లుగా విద్యుత్ అధికారుల అలసత్వంతో మరో గండం తండావాసులకు ఏర్పడింది. మండలంలోని పలు గ్రామాల్లో పురాతన కాలంలో వేసిన విద్యుత్ స్థంభాలు వానకు తడిసి, ఎండకు ఎండుతూ ఉంటంతో అవి శిథిలావస్తకు చేరుతున్నాయి. అంతే కాకుండా స్థంభాలకు బిగించిన కాసారాలు ఎండకు, వానకు తడిసి పూర్తిగా పాడైపోయాయి. స్థంభానికి ఉన్న కాసారం విరిగి దాని గుండా వెళ్తున్న 11కేవీ విద్యుత్ తీగ ఊడింది. అయితే స్థంభం నుంచి వైరైన పిన్ను, విద్యుత్ తీగ ఓ ఇంటికి కనెక్షన్ ఇచ్చిన సర్వీస్ వైర్ ఆధారంగా గాల్లో వేళాడుతోంది. పది రోజులుగా గాల్లో



వేలాడుతూ గాలి వీచినపుడు స్థంభానికి ఆనుకోవటంతో మంటలు చెలరేగుతున్నాయని తండా వాసులు భయాందోళనకు గురవుతున్నారు. వర్షం వచ్చిన, తీగ తెగి ఇండ్ల మీద పడిన ప్రాణాలు పోతాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై విద్యుత్ శాఖ అధికారులకు, గ్రామ పంచాయతీ సిబ్బందికి తెలిపి పదిరోజులైనా పట్టించుకోవటంలేదని, ప్రాణాలు పోతేగాని స్పందించరా అంటూ తండా వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలని తండా వాసులు కోరుతున్నారు.

తాళ్లపాయి అనకట్టును సందర్శించిన ఇరిగేషన్ ఎస్ఈ

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని మట్వాడ గ్రామ తళ్లపాయి ఆనకట్టను సోమవారం నీటిపారుదల శాఖ ఎస్ఈ నర్సింహారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆనకట్టు పరిస్థితిని పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఆనకట్టు విస్తీర్ణం పెంచితే రైతులకు జరిగే ప్రయోజనాలు తెలుసుకున్నారు. తమ శాఖ నుండి రైతులకు ప్రయోజనం చేకూర్చేలా అన్ని



విధాలా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. తదుపరి గ్రామ అధ్యక్షులు వాసం వీరస్వామి మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ గ్రామమైన మట్వాడ గ్రామంలో రైతులు నేటికి వ్యవసాయం వర్షాధారిత వ్యవసాయం మీదనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. ఈ గ్రామం చుట్టూ రెండు పెద్ద వాగులు ప్రవహిస్తున్న పొలాలకు చుక్క నీరు అందని పరిస్థితి నెలకొందని, మట్వాడ మీది నుంచి ప్రవహించే నేలవంచ వాగుపై తళ్లపాయి ఏరియాలో చిన్నకట్టు ఉన్న కేవలం కంబాలపల్లి చెరువుకు నీరు తీసుకువెళ్లటమే తప్ప మట్వాడా గ్రామ వ్యవసాయ పొలాలకు చుక్కనీరు అందే పరిస్థితి లేదని వాపోయారు.ఈ కార్యక్రమంలో డీఈ రమేష్, ఏఈలు శేఖర్, శ్రీదేవి, రైతులు పూనెం లక్ష్మీనారాయణ, గుగ్గిళ్ల నరసింహ, ఈసం రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పశువుల అంగడి వేలం 38 లక్షలు

- మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్

నవతెలంగాణ తొర్రూరు

2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను తొర్రూరు మున్సిపల్ పరిధిలోని పశువుల సంత అంగడివేలం స్థానిక కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ మాట్లాడుతూ పశువుల సంత ద్వారా 37 లక్షల 32వేల రూపాయలకు ముత్యాల ఆంజనేయులు ద్వారా లెక్కించుకున్నాడని, చికెన్ వ్యర్థలకు గాను లక్ష రూపాయలతో కాంట్రాక్టర్ ప్రసాద్ కు వచ్చిందన్నారు. కమెల 68 వేల రూపాయలకు ప్రణీత్ కుమార్ కు వచ్చిందన్నారు. గంప చీటీ, తై బజారు ఎవరు టెండరు వేయకపోవడంతో వాటిని వాయిదా వేసినట్లు తెలిపారు.

ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి ఎంపీ బలరాంనాయక్ ప్రశంసా

ప్రతిపక్షాలను సమర్ధవంతంగా ఎదుర్కొంటున్నారని అభినందన

నవతెలంగాణ తొర్రూరు



ఇటు నియోజకవర్గంలో, అటు అసెంబ్లీలో ప్రతిపక్షాల ప్రశ్నలకు సమర్థవంతంగా సమాధానం ఇస్తూ ఎదుర్కొంటున్నారని మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఒడ్డిని ప్రశంసించారు. సోమవారం హైదరాబాదు వెళుతున్న క్రమంలో తొర్రూరు పట్టణంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి తారసపడ్డారు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. తొర్రూరు పట్టణంలో తన కార్యక్రమాలు ముగించుకున్న అనంతరం స్థానిక కార్యకర్తలతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యేని చూసిన ఎంపీ బలరాంనాయక్, తన వాహనాన్ని ఆపి స్నేహపూర్వకంగా పలకరించారు. యశస్విని బాగున్నారా?" అని అడిగిన ఎంపీకి, ఎమ్మెల్యే హాస్యంగా స్పందిస్తూ "అన్న బాగున్నారా? ఎటు వెళ్తున్నారు?" అని ఆప్యాయంగా పలుకరించారు. ఇరు నాయకుల మధ్య జరిగిన ఆ హృదయపూర్వక సంభాషణను అక్కడున్న కార్యకర్తలు ఆసక్తిగా తిలకించారు.

యువత ఎర్రజెండా పోరాటాల వైపు రావాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అలవాల వీరయ్య

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన

-భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లకు ఘన నివాళి

నవతెలంగాణ-మరిపెడ

ఎర్రజెండా పోరాటాల వైపు నేటి యువతరం రావాలని పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని అందరూ ఉద్యమంలోకి రావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అలవాల వీరయ్య అన్నారు. మరిపెడ మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజగురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతి సందర్భంగా సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ప్రజాసంఘాల నాయకులు అగ్రభాగాన నడిచారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర జరిగిన సభలో అలవాల వీరయ్య పాల్గొని మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ సామ్రాజవాదానికి వ్యతిరేకంగా అతి చిన్న వయసులో పోరాడి చరిత్ర వారి కుందన్నారు.దేశం కోసం ప్రాణాలర్పించిన ముగ్గురు యువకులను ఈ దేశం ఎప్పటికీ మర్చిపోలేదని వారు నాటిన విత్తనాలే రేపటి విప్లవాలకు నాంది పలకాలని అలవాల వీరయ్య యువకులకు



పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతిబాస్, పట్ల మధు, సిపిఐ (ఎం) మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజన్న, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య, డీవైఎఫ్ఐ నాయకులు బోడపట్ల రాజశేఖర్, భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : వీరుల ఆశయాలను యువత కొనసాగించాలని సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్ అన్నారు. సోమవారం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వివేకానంద సెంటర్ నుంచి భగత్సింగ్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దూడ్డెల రామూర్తి, పట్టణ ఏరియా ఓన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు, పట్టణ కమిటీ సభ్యులు చిపిరి యాకయ్య, కుమ్మరికుంట్ల నాగన్న, బానోతు వెంకన్న, మందుల మహేందర్, శాఖ కార్యదర్శులు నూనె శ్రీనివాస్, బానోతు రాజేష్ పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : మండలంలోని కలవల గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా కొవ్వత్తులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(కం) సీనియర్ నాయకులు చాగంటి కిషన్ మండల కమిటీ సభ్యులు మోడెం వెంకటేశ్వర్లు తాడబోయిన శ్రీశైలం, జయరాజ్,శాఖ కార్యదర్శి లింగమ్మవెంకన్న ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భగత్‌సింగ్ రాజగురు సుఖదేవ్ 94వ సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పివైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుడుం వీరభద్రం మాట్లాడారు. కార్యక్రమంలో రామగిరి భిక్షం, ఏపూరి వీరభద్రం, ఐలయ్య, సంగన్న, మహేష్, నాగేశ్వరరావు, మురళి, సుధాకర్, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమాం సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో , (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి లతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లావ్యాప్తంగా ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు వారికి



కేటాయించిన మండలాలలో అన్ని వసతి గృహాలను తనిఖీ చేసి డైట్‌మెనూ, సానిటేషన్, పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల స్థితిగతులు, వారికి అందిస్తున్న సౌకర్యాలు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు తీసుకుంటున్న చర్యలను తనిఖీ చేయాలని సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా తగిన ఏర్పాట్లను సమకూర్చాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఉద్యోగుల ఇండ్లలో సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ రహితంగా మార్చడం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో పురుషోత్తం, బీసీఓ వెంకటేశ్వర్లు, బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, డిపిఓ హరిప్రసాద్, ఆర్అండ్‌బి ఈ ఈ భీమ్లానాయక్, డివిహెచ్ ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఏడిఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశిరామ్ నాయక్, డీఎస్ఓ ప్రేమ్‌కుమార్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిడబ్ల్యుఓ ధనమ్మ, జిఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణరెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, ఏపీడిఆర్డిఓ జయశ్రీ, మెప్మా పీడీ పాల్గొన్నారు.

మహిళా నేరాల నిరోధంలో షీ టీమ్స్ కీలకపాత్ర

ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహిళలపై నేరాలు నిరోధించడంలో షీ టీమ్స్ కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేక అన్నారు. సోమవారం ఎస్పీ మానుకోటలోని షీ టీమ్స్, మహిళా పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి అక్కడి పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా మహిళా భద్రత, హక్కుల పరిరక్షణ, హింసావివరాలు, కేసుల ప్రగతి మొదలైన అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 'మహిళలపై జరిగే నేరాలను పూర్తిగా అరికట్టేందుకు షీ టీమ్స్ టీమ్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని, బాధితులకు తక్షణ సహాయం అందించి, న్యాయం కల్పించేందుకు నిరంతరం పని



చేస్తుందన్నారు. మహిళా పోలీస్ స్టేషన్లను మరింత బలోపేతం చేసి, ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి తేవాలని సూచించారు.

షీ టీమ్స్ పనితీరు సమీక్ష

మహిళల భద్రత కోసం షీ టీమ్స్ టీమ్స్ నిర్వహిస్తున్న కార్యకలాపాలపై సమీక్షించారు. కాలేజీలు, కార్యాలయాలు, బస్టాండ్లు, పబ్లిక్ ప్లేసుల్లో మహిళల రక్షణకు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. సైబర్ నేరాలు, హారస్‌మెంట్‌పై ఆపరేషన్ల గురించి ఆర్ఎస్సై సునందాను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళల భద్రతకు సంబంధించి హెల్ప్‌లైన్ నంబర్లు విస్తృతంగా ప్రచారం చేయాలని సూ చించారు. మహిళా పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, నేర నివేదికలు, పెండింగ్ కేసులు, బాధితులకు అందిస్తున్న సహాయం, కౌన్సెలింగ్ సేవలు, స్టేషన్‌లో మహిళా సిబ్బంది సంఖ్య గురించి సమీక్షించారు. బాధిత మహిళలతో మాట్లాడి, వారికి పోలీస్ డిపార్ట్‌మెంట్ నుంచి అందించాల్సిన సహాయంపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్.బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, సీఐ సరవయ్య, ఎస్.ఐ దీపిక, షీటీం టీమ్స్ ఆర్ఎస్సై సునందా, ఎస్.ఐ ఆనందం,సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదకర టీబీని అంతం చేయాలి

పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి

ప్రపంచ క్షయవ్యాధి సందర్భంగా ర్యాలీ

నవతెలంగాణ-మరిపెడ

ప్రమాదకర క్షయ వ్యాధి (టీబిని) నివారించాలని, దాన్ని అంతం చేయడానికి ప్రజలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి పిలుపునిచ్చారు. సోమవారం మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా 2025 ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ ప్రపంచ



క్షయవ్యాధి దినోత్సవాన్ని 1982నుండి ప్రతి సంవత్సరం మార్చి 24న జరుపుకుంటున్నామని తెలిపారు. దేశంలో ఈ వ్యాధితో దాదాపు 25,90,000 మంది క్షయవ్యాధితో బాధ పడుతున్నారని తెలిపారు. మూడు వారాల కంటే ఎక్కువ లేదా అంతకంటే ఎక్కువ కాలం దగ్గు ఉండటం రక్తం లేదా శ్లేష్మంతో కూడిన దగ్గు, ఛాతీ నొప్పి, లేదా శ్వాస తీసుకునేటప్పుడు లేదా దగ్గుతున్నప్పుడు నొప్పి అనుకోకుండా బరువు తగ్గడం అలసట (సాధారణ బలహీనత)జ్వరం (సాధారణంగా 60-85శాతం మంది రోగులలో) రాత్రిపూట చెమటలు (నిద్రలో అధికంగా చెమట పట్టడం)చలి (తీవ్రంగా వణుకు)వంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, హెల్త్ సూపెర్వైసోర్ సుదర్శన్, ఆచార్యులు,లక్ష్మి కుమారి, సిరి, సాయి శ్రీ, ఝాన్సీ, ఉపేంద్ర, తరణి, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొర్రూరు సిబ్బంది క్షయ అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యులిత మాట్లాడుతూ టీబీ వ్యాధిని నిర్మూలించడానికి ప్రపంచవ్యాప్త నిబద్ధతను ప్రేరేపిస్తుందన్నారు. ర్యాలీ, అవగాహన కార్యక్రమంలో డాక్టర్ సుగునాకర్, డాక్టర్ నందన, డాక్టర్ ప్రియాంక, సూపర్ వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, పీహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

ఓసీ క్లబ్ ను వెంటనే స్వాధీనం చేసుకోవాలి

సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-మహబూబాబాద్

ఓసి క్లబ్‌గా చలామణి అవుతున్న ప్రభుత్వ క్లబ్‌ను వెంటనే స్వాధీనం చేసుకోవాలని కోరుతూ సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్‌సారధిరెడ్డి మాట్లాడుతూ పట్టణంలో నడిబొడ్డున రెండు ఎకరాల విస్తీర్ణంలో రూ.50కోట్ల విలువచేసే ప్రభుత్వ క్లబ్‌ను వెంటనే స్వాధీనం చేసుకోవాలని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ క్లబ్ అని



అన్నారు. 2017లోనే గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ రికార్డ్స్‌లో నెంబర్‌లతో వెలికితీశామని,కానీ నాటి ప్రభుత్వంలో కొంతమంది ప్రభుత్వ పెద్దలు ఈ క్లబ్ ప్రభుత్వానిది కాదని తప్పుదోవ పట్టించాలని చూసిన అటు మున్సిపాలిటీ సమావేశాల్లో మరియు ప్రజాక్షేత్రంలో సిపిఐ కౌన్సిలర్లుగా, సిపిఐ పార్టీగా ఆందోళనలు నిర్వహించామని తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఇండోర్ స్టేడియం గాని కళాక్షేత్రం కానీ నాలెడ్జ్ కేంద్రంగా బహుళ ప్రయోజనాల కోసం ఈ క్లబ్ ను ఉపయోగించాలని కోరారు. తక్షణమే ప్రభుత్వం, ఎమ్మెల్యే మురళినాయక్, ఎంపీ బలరాంనాయక్ దీన్ని పరిశీలించి స్వాధీన పరుచుకునేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్‌సింగ్ కుమార్ వినతిపత్రం అందించడంతో పాటు ఒకసారి ప్రభుత్వ క్లబ్ ను సందర్శించాలని బి అజయ్ సారధిరెడ్డి కోరగా కలెక్టర్ స్పందించి త్వరలో సందర్శిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, దేశపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి వెలుగు శ్రావణ్, ఎండీ ఫాతిమా, ఆబోతు అశోక్, జలగం ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆశ, మధ్యాహ్న భోజన కార్మికుల అక్రమ అరెస్టులు తగవు

నవతెలంగాణ-మహబూబాబాద్

ఎన్నికల ముందు ఆశ వర్కర్లకు, మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వానికి విన్నవించుకోవడానికి హైదరాబాద్ వెళ్తున్న వారిని జిల్లావ్యాప్తంగా అక్రమంగా అరెస్టు చేశారని, ఈ అరెస్టులను సిఐటియు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. గతేడాది నుండి అధికారులకు, ఎమ్మెల్యేలకు, రాష్ట్ర ప్రభుత్వానికి హామీలను అమలు చేయాలని ఎన్నిసార్లు విన్నవించినా, ఆందోళనలు, పోరాటాలు చేసినా సమస్య పరిష్కారం కానందున అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సమస్య పరిష్కారం లభిస్తుందనే ఆశతో వెళ్లే ఆశ వర్కర్లను, మధ్యాహ్న భోజన కార్మికులను అక్రమంగా పోలీసుల తోటి అరెస్టులు చేయించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన ఏపాటిదో అర్థం అవుతుందని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా అరెస్టులు చేసి పోరాటాలను అణచివేతను మానుకోని హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

గార్ల : ఆశ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని చలో హైదరాబాద్‌కు కార్యక్రమానికి వెళుతున్న ఆశ కార్యకర్తలను ప్రభుత్వం అక్ర మంగా అరెస్టులు చేయడం అప్రజా స్వామికమని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి



శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్వర్యంలో పట్టణ పురవీధులలో ప్రదర్శన నిర్వహించి, స్థానిక నెహ్రూ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు రమాదేవి, నమ్మి చంద్రమ్మ, పార్వతి ఉన్నారు.

మొక్కుబడిగా ఉపాధి హామీ ప్రజావేదిక

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులలో భాగంగా 2023 ఏప్రిల్ నుండి 2024 మార్చి 31 వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ 13 రోజుల పాటు నిర్వహించి మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావేదిక స్థానిక ఎంపీడీవో పూర్ణచందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో తనిఖీ చేసిన వివరాలు జిల్లా గ్రామీణాభివద్ధి అధికారి మధుసూదన్ రాజుకు బిఆర్పీలు తనిఖీ చేసిన వివరాలను వివరించి చెప్పారు.



మండలంలోని 29గ్రామాలు, ఆవాసాలలో తనిఖీలు నిర్వహించి వివిధ గ్రామాలలో మొత్తం చేసిన 335 పనులకుగాను కూలీల ఖర్చు రూ.3కోట్ల38లక్షల50వేల రెండు వందల85రూపాయల కూలీల ఖర్చుతో మెటీరియల్ ఖర్చు2356609 రూపాయలతో ఉపాధి హామీ పథకంలో ఖర్చు చేసినట్లు వివరించారు.ఇందులో అత్యధికంగా నిధులను రికవరీకి అధికారులు మడిపల్లి, ఫతేపురం, వెంకటాపురం, చర్లపాలెం, గుర్తురు గ్రామాలలో అవినీతి జరిగిందని వాటి రికవరీకి ఆదేశాలు జారీ చేశారు. అతి తక్కువగా కంటయపాలెం, పోలేపల్లి, కర్కాల గ్రామాలలో వెయ్యి రూపాయల లోపు రికవరీకి ఆదేశాలు జారీ చేశారు. ముందుగా మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఓపెన్ ఫోరంలో అధికారులు తప్ప ఏ ఒక్కరూ ప్రజా ప్రతినిధులు కానీ, ఉపాధి హామీలో పని చేసే కూలీలు కానీ ఏ ఒక్కరు రాకపోవడంతో సమావేశం అధికారుల మధ్యనే జరిగి వేలవేలబోయింది. అక్కడికి వచ్చిన కొంత మంది ప్రజలు ఉపాధి హామీ లో పనులు చాలా తక్కువగా జరుగుతున్నాయని, మండలంలో పనిచేసే ఏపీవోలు ముగ్గురు మారిన టెక్నికల్ అసిస్టెంట్లు బదిలీలు కాక గత పది సంవత్సరాలుగా తొర్రూర్ మండలంలోనే పని చేస్తూ ఇక్కడే తిష్ట వేశారని గుసగుసలాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అంబుడ్స్ మెన్ అధికారి బెస్త ఆదాము, క్వా సి పుష్పలత, సురేంద్ర, ఎస్ ఆర్ పి చెన్నకేశవులు, ఏపీవోలు మధు, ప్రార్ధసారధి, ఏఈలు యుగేందర్, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబానికి అండగా ఉంటాం

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు రూరల్

సూర్యాపేట జిల్లాలోని బీబీగూడెం శివారులో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తొర్రూరు మండలం కంటాయపాలెం గ్రామానికి చెందిన గడ్డం రవీందర్ (34), ఆయన భార్య రేణుక (28), కుమార్తె రిషిత (8) మృతి చెందారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. అసెంబ్లీ సమావేశాల మధ్యలోనే నేరుగా కంటాయ పాలెం గ్రామానికి చేరుకున్నారు. మృతుల పార్థివదేహాలను సందర్శించి, వారికి పూలమాలలు



వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ..ఒకే కుటుంబానికి చెందిన వారు రోడ్డుప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు.ఎమ్మెల్యే వెంట మార్కెట్ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి, మెరుగు మల్లేశం, సోమ రాజశేఖర్, చిట్టి మల్ల మహేష్, ముద్దసాని సురేష్, నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎర్రబెల్లి

మండలంలోని కంటయపాలెం గ్రామానికి చెందిన ప్రమాద బాధిత కుటుంబాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. ఆదివారం జరిగిన సూర్యాపేట జిల్లా చివ్వెంలా మండలం బీబీగూడెం వద్ద జరిగిన కార్ యాక్సిడెంట్ లో కంటయపాలెం గ్రామానికి చెందిన గడ్డం రవీందర్, అతని భార్య రేణుక, అతని కూతురు రితికలు మరణించగా వారి పార్థివ దేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, పొనుగోటి సోమేశ్వరరావు, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, బిందు శ్రీనివాస్, ఎర్రం రాజు నాయకులు తదితరులు నివాళులర్పించారు.

గ్రామ దీపికల సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-గార్ల

గ్రామ దీపికల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ ఐకెపి,వివోఏ ఉద్యోగుల సంఘం(సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం ఏపిఎం నరేందర్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ దీపికలకు ప్రభుత్వం హామీ ప్రకారం రూ.20వేలు చెల్లించాలని, గ్రామ సంఘం నుండి రూ.3వేలు చెల్లించాలని, బకాయి ఉన్న శ్రీనీధి ఇన్సెంటీవ్‌లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అర్హులైన వివోఏలకు సిసిలుగా పదోన్నతి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు సిహెచ్. మౌనిక, కృష్ణవేణి, వసంత, వినోద తదితరులు ఉన్నారు.



కోటగుళ్లను సందర్శించిన ఇటలీ ఆర్కిటెక్చర్ బృందం



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళను ఇటలీకి చెందిన రాబర్టో,మేఘా ఆధ్వర్యంలో ఇటలీ ఆర్కిటెక్చర్ బృందం సోమవారం సందర్శించింది. మొదట ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఇటలీ బృందం ఆలయ శిల్ప సంపదను కెమెరాల్లో ఫోటోలు, వీడియోలు చిత్రీకరించుకున్నారు. హైదరాబాదులో నూతనంగా నిర్మించనున్న ఒక మండపానికి నమూనా కోసం కోటగుళ్ళని సందర్శించినట్లు ఇటలీ బృందం సభ్యులు తెలిపారు.

మావోయిస్టుల కదలికలపై అప్రమత్తం

ఏటూరునాగారం ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ



నవతెలంగాణ-వెంకటాపురం

మావోయిస్టుల కదలిలపై అప్రమత్తంగా ఉండాలని ఏటూరునాగారం ఏఎస్పీ శివమ్ ఉపా ధ్యాయ సూచించారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేరాలు, పరిశోధన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీసీ టీవీలు పరిశీలించారు. ఏజెన్సీలో అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని తెలిపారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల గ్రామాలపై ప్రత్యేకంగా ఏర్పాటు చేయాల న్నారు. మావోయిస్టు ప్రభావిత గిరిజన ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. మావోయిస్టు సానుభూతి పరులపై వారి కదలికలపై అనునిత్యం పర్యవేక్షించాలని తెలిపారు. సీఐ బండారు కుమార్, ఎస్సై తిరుపతిరావు, సిఆర్పిఎఫ్ అధికారులు, సివిల్ పోలీసులు ఉన్నారు

వేసవిలో విద్యుత్ కోతలు లేకుండా చర్యలు

భూపాలపల్లి ఎస్ఈ మల్చూర్‌నాయక్

మల్లూరు సబ్ స్టేషన్‌లో అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

నవతెలంగాణ-మంగపేట

వేసవిలో విద్యుత్ కోతలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, ఎక్కడ మరమ్మతులు అవసరమో వెంటనే విద్యుత్ సిబ్బంది ప్రణాళికలు వేసుకొని మర మ్మతులు చేపడుతున్నారని భూపాలపల్లి ఎస్ఈ మల్చూర్‌నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని మల్లూరు సబ్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను డీఈ పులుసం నాగేశ్వర్‌రావుతో కలిసి పరిశీలించారు. విద్యుత్ అధికారులు, సిబ్బందికి చేపట్టాల్సిన పనులపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మల్లూరు సబ్ స్టేషన్‌లో అదనంగా 5ఎంవీఏ కెపాసిటీ కలిగిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మల్లూరు సబ్ స్టేషన్‌లోని మల్లూరు ఫీడర్ పై మంగపేట సబ్ స్టేషన్ నుంచి బుచ్చంపేట ఫీడర్లపై అధికంగా లోడ్ ఉన్నందున నూతనంగా పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత వేసవిలో నాణ్యమైన విద్యుత్ అందించడానికి కావాల్సిన ప్రణాళికలను రూపొందించుకొని దానికి అనుగుణంగా పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కన్స్ట్రక్షన్ డీఈ ఎస్ సదానందం, ఏటూరునాగారం ఏడీఈ వి సుధాకర్, ప్రొటెక్షన్ ఏడీఈ డి ప్రశాంత్‌రెడ్డి, ఇన్‌చార్జి ఏఈ కృష్ణారావు, మల్లూరు లైన్ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, మంగపేట లైన్ ఇన్‌స్పెక్టర్ మధు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.





జాతీయస్థాయి మేధో సంపత్తి హక్కులపై అవగాహన కార్యక్రమం విజయవంతం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం

నవతెలంగాణ - ములుగు

ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'మేధో సంపత్తి హక్కులు - డిజిటల్ యుగంలో పేటెంట్ పాత్ర, ఆవిష్కరణలు, సవాళ్లు, పరిష్కారాలు' అను అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమం విజయవంతమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం సోమవారం పేర్కొన్నారు. కళాశాల లైబ్రరీ, ఇనార్మేషన్ సైన్స్ విభాగధిపతి డాక్టర్ బి జగదీష్, ఐక్యూఏసి కన్వీనర్ డాక్టర్ బి బాలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఒకరోజు జాతీయస్థాయి అవగాహన కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ నూతన ఆవిష్కరణలు కనుక్కోవడం, భద్రతను పొందటానికి పేటెంట్ రిజిస్ట్రేషన్ అవసరమని తెలిపారు. ఈ జాతీయస్థాయి అవగాహన సదస్సుకు ప్రముఖ సైంటిస్ట్, పేటెంట్ ఐపిఆర్(ఐపీఆర్) సొల్యూషన్ డైరెక్టర్ డాక్టర్ ముంజం శంకర్‌రావు ప్రధాన వక్తగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరు శాస్త్రీయ దృక్పథంతో నూతన ఆవిష్కరణలు చేపట్టాలన్నారు. అప్పుడే అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని తెలిపారు. కార్యక్రమం కన్వీనర్ డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఆన్‌లైన్‌లో జాతీయస్థాయిలో 200 మంది, ఆఫ్‌లైన్‌లో 100మంది హాజరయ్యారని పేర్కొన్నారు. కళాశాల ఐక్యూఏసీ కన్వీనర్ డాక్టర్ బి. బాలయ్య, కళాశాల స్టాఫ్ సెక్రెటరీ డాక్టర్ జె సోమన్న, కళాశాల వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు బి శిరీష, వృక్షశాస్త్ర అధ్యాపకురాలు ఎస్ సరిత, కళాశాల అధ్యాపకులు బి బాలయ్య, ఎస్ కవిత, జె సోమన్న, కే సరిత, పి నాగమణి, బి శిరీష, డి రాధిక, తదితరులు పాల్గొన్నారు.

పవిత్ర రంజాన్ మాసంలో దారుణం

ఖబ్రస్తాన్ మినార్‌లను ధ్వంసం చేసిన దుండగులు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలోని అనేక సంవత్సరాలుగా ముస్లిం జనాభా ఎక్కువ ఉన్నప్పటికీ మతాల మధ్య ద్వేషాలు చిచ్చు లాంటి సంఘటనలు మండలంలో ఎన్నడు చోటు చేసుకోలేదు. ఈ విషయం, ప్రజలతో పాటు పోలిస్ రికార్డులో కూడా లేదు. కాగా మండలంలో పవిత్ర రంజాన్ మాసంలో సోదర భావంగా మెలిగే ప్రజల మధ్య ఉండే ఖబ్రస్తాన్ మీనార్ల ధ్వంసం ఆదివారం రాత్రి జరిగింది. ఈ దారుణ వ్యవహారం తెరపైకి రావడం ముస్లింలను నిరాశ కల్పించింది. స్థానిక ముస్లిం గ్రామ పెద్దలు గుర్తు తెలియని వ్యక్తుల దుశ్చర్యగా భావించి స్థానిక పోలిస్ స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం గ్రామ పెద్దలు మండల కేంద్రానికి సంబంధించిన ప్రజల మధ్య ఉన్న సత్సంబంధాలను వాస్తవాలను పోలీసుల దృష్టికి తీసుకొచ్చారు. మండలంలో ఇలాంటి దారుణాన్ని కూడగట్టడం ముస్లింలను ఆవేదనకు గురి చేసిందని వివరించారు. ఇలాంటి దారుణానికి పురుడు పోసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

చర్యలు తప్పవు : కాటారం డీఎస్పీ

ఖబ్రస్తాన్ మీనార్‌ల ధ్వంసం విషయంపై స్థానిక ముస్లిం గ్రామ పెద్దలు పోలీసులను ఆచరించడంతో స్థానిక పోలీసులు, డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి సిఐ రామచంద్ర రావు, ఎస్ఐ కే పవన్‌కుమార్ ముస్లింలకు భరోసా కల్పించారు. మనోభావాలను దెబ్బతీసే విధంగా దుశ్చర్యలకు పాల్పడితే ఎవరైనా సహించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ముస్లిం యువకులు గ్రామస్తులు సమన్వయం పాటిస్తూ పోలిస్ శాఖకు సహకరించాలని, ఆయన కోరారు.

అందుబాటులో 210 చలి వేంద్రాలు

జిల్లా పంచాయతీ అధికారి ఒంటేరు దేవ్‌రాజ్

నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర పంచాయతీ రాజ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ, కమిషనర్, జిల్లా కలెక్టర్, ములుగు ఆదేశాల మేరకు ములుగు జిల్లాలో ఎండ తీవ్రత దృష్ట్యా ప్రతి గ్రామ పంచాయతీలో ఒక్కటి చొప్పున జిల్లా వ్యాప్తంగా మొత్తం 210 చలి వేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉండే ప్రదేశాలలో ఏర్పాటు చెయ్యడం జరిగిందని జిల్లా పంచాయతీ అధికారి దేవ్‌రాజ్ సోమవారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం మండుతున్న ఎండల సమయంలో ప్రజలు వారి అవసరాలు నిమిత్తం బయటికి వెళ్లినప్పుడు తాగు నీటికి ఇబ్బంది ఏర్పడకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లా ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ, ఆదేశాల మేరకు మూగజీవుల కోసం, పక్షులు కోసం, కోతుల కోసం ప్రత్యేకంగా నీటి తోట్లు, ప్లాస్టిక్ టబ్స్ కలిపి మొత్తం 360 తాగు నీటి తోట్లను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు.

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు

నాగేపల్లి స్టేజిలో ఆటో బోల్తా పడి చికిత్స పొందుతున్న వారిని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోమవారం పరామర్శించారు. మంథని మండలంలోని బట్టుపల్లి గ్రామం నుండి మండలంలోని మల్లారం గ్రామానికి మిర్చి ఎరేందుకు ఆటలో రైతు కూలీలు పనికి వెళుండగా నాగేపల్లి స్టేజ్ వద్ద ఆటో బోల్తా పడింది. ప్రమాదవశాత్తు ఈనెల 21న యాక్సిడెంట్ కాగా వారిని మంథని, గోదావరిఖని,కరీంనగర్, హైదరాబాద్ తదితర పట్టణాల్లోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. అధైర్య పడొదు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను, ఆస్పత్రి సిబ్బందిని మంత్రి ఆదేశించారు.



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని బాలన్నగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దన్నూరి పోతురాజు కుమారుడు సాయికిరణ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. కాగా సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.15వేల ఆర్థిక సాయం అందించారు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకన్న, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్యల నేతృత్వంలో సోమవారం బాలన్నగూడెం గ్రామం చేరుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పోతురాజు కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉండి కాపాడుకుంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేను కలిసిన రాజబాబు

నవతెలంగాణ-కాళేశ్వరం

కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని కాళేశ్వరంలో మహదేవపూర్ మండలం ఎస్సి సెల్ అధ్యక్షులు లేతకారి రాజబాబు కలిశారు. కొమ్మూరి కొన్ని పనుల నిమిత్తం కాళేశ్వరం రాగా కాళేశ్వరంలో కలిసి ముచ్చటించారు. గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నిట్టూరి నగేష్, మైనార్టీ నాయకులు ఫారిది, యూత్ నాయకులు సంతోష్, జన్ను శేఖర్ పాల్గొన్నారు.



విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకురావాలి : డీఈ పాపిరెడ్డి

గోపాలపురంలో సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

నవతెలంగాణ-చిట్యాల

గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉంటే విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకురావాలని విద్యుత్ డీఈ పాపిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గోపాలపురం గ్రామంలో నూతనంగా సింగిల్ ఫేస్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని వాటిని ప్రారంభించి మాట్లాడారు. విద్యుత్ ఓవర్ లోడ్ సమస్యతో గోపాలపురం గ్రామంలో ప్రతి రోజు ఇబ్బంది ఏర్పడేదని అన్నారు. విద్యుత్ అధికారులకు సమస్యగా మారేదని అధికారులు స్పందించి గ్రామంలో మూడు 25కేవీ సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్లను గ్రామంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ ఎండాకాలంలో కరెంటు సమస్యలు తలెత్తకుండా ఉండాలనే లక్ష్యంతో గ్రామంలో మూడు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలంలోని గ్రామాలలో ఎలాంటి కరెంటు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. అధికారులకు ప్రజలు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సబ్ డివిజన్ ఏడిఈ సందీప్ పటేల్, చిట్యాల ఏఈ చంద్రశేఖర్, లైన్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్, ఏఎల్ఎం బోయిని సంతోష్, జీపీ ఎలక్ట్రిషన్ కటికం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



క్షయ నిర్మూలణ పట్ల అవగాహన ర్యాలీ





నవతెలంగాణ-గణపురం

క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధకారి డాక్టర్ అనూష సూచించారు. సోమవారం మండల కేంద్రంలో క్షయ వ్యాధి నిర్మూలన కోసం ర్యాలీ తీశారు. సంక్రమిత వ్యాధుల్లో క్షయ ఒకటని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలను హరించేస్తుందని తెలిపారు. మైకో బ్యాక్టీరియా క్రిమి వల్ల ట్యూబర్క్యులోసిస్ (క్షయ) వ్యాపిస్తుందన్నారు,. వ్యాధిగ్రస్తులు సకాలంలో మందులు వాడకపోవడంతో ఇతరులకు సోకే ప్రమాదం ఉందని తెలిపారు. వ్యాధి సోకిన వ్యక్తులు దగ్గితే వారి నుంచి బ్యాక్టీరియా మనకు చేరి దగ్గు జ్వరం బరువు తగ్గడం. లాంటి లక్షణాలు ఏర్పడతాయన్నారు. వీటిని గుర్తించి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని అన్నారు. డాక్టర్ నర్మద, డాక్టర్ సాయి సుచరిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మంగపేట : ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని చుంచుపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు చిన్నపాక యమున ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యమునా మాట్లాడుతూ సకాలంలో సరైన వైద్యం ద్వారా క్షయ వ్యాధిని నిర్మూలించవచ్చని తెలిపారు. వ్యాధి లక్షణాలు గుర్తింపు పై ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతోనే ర్యాలీని నిర్వహించినట్లు వెల్లడించింది. ఈ చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



మహదేవపూర్ : ప్రపంచ టీబీ నివారణ దినోత్సవం సందర్భంగా మహదేవపూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబటిపల్లి, సూరారం, పంకెన, పలిమెల, నీలంపల్లి, ఆరోగ్య ఆయుష్మాన్ మందిర్ పరిధి గ్రామాలలో, ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. డాక్టర్ కళ్యాణి ఆధ్వర్యంలో అంబట్ పల్లిలో ర్యాలీ చేపట్టి ప్రతిజ్ఞ చేపించారు. టీబీ లక్షణాలుంటే సమీప ప్రభుత్వ ఆసుపత్రి లో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డాక్టర్‌లు రఘురామాన విజయకుమార్, హెచ్ఈఓ సోనాజీ, హెచ్‌వి లక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ మాషుక్ అలీ, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రమోహన్, ఏఎన్ఎంలు సుజాత, కనకదుర్గ, బ్యూలా శ్రీలత, లావణ్య, శైలజ, స్వరూపరాణి, జి పద్మదేవి, పుష్ప, ఆదిలక్ష్మి, స్వప్న, జి సౌమ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ...

మహదేపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ పోరిక రాజు ఆధ్వర్యంలో సోమవారం టీబీ అవగాహన సమావేశం జరింది. రెండు వారాలపాటు పొడి దగ్గు, జ్వరం వంటి లక్షణాలనులు ఉంటే వైద్యులను స్పందించాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయ్ కుమార్ మాట్లాడుతూ క్షయ వ్యాధి వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, పరిశుభ్రతను పాటించాలని అన్నారు. పస్తుతం యువత ధూమపానం, మద్యపానం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్, వేముల రమేష్, డాక్టర్ మాధవి, శాఖమూరి రవీందర్, రమేష్, రాజేందర్, డాక్టర్ రజిత, మున్నయ్య, పరశురాములు, రవీందర్ మాధురి, రమ్య అధ్యాపకేతర బృందం శ్రీధర్, రవీందర్, కరీంబి, శివ, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



పీహెచ్‌సీ సిబ్బందికి అవార్డుల ప్రదానం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం లోని కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, డాక్టర్ రమ్య, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ఏఎన్ఎం రాజమణి, ఆశ కార్యకర్త శ్రీలత టీబీ పట్ల ప్రజల్లో అవగాహనా కల్పించి ఉత్తమ సేవలు అందించారు. ఇందుకుగాను సోమవారం .ప్రపంచ క్షయవ్యాది దినోత్సవం సందర్భంగా భూపాలపల్లిలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జాయింట్ కలెక్టర్ విజయ్ కుమార్,అడిషన్ కలెక్టర్ విజయలక్ష్మి, సబ్ కలెక్టర్ మయాన్ సింగ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి మధుసూదన్ చేతుల మీదుగా భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ లో అవార్డులు ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో డిస్ట్రిక్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ శ్రీదేవి,డాక్టర్ ప్రమోద్, జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు



విద్యార్థులకు పెన్నులు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం పురస్కరించుకొని కాళేశ్వరం జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, ఏఏం బ్రాహ్మణ పల్లి, బొమ్మాపూర్, పి యస్ బేగ్లూరు, అన్నారంలలో సోమవారం అవగాహనా కలిపించారు. కాళేశ్వరం స్కూల్‌లో విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేసినట్లు డాక్టర్ సుస్మిత, తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిణి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ప్రత్యేక బస్సు, ఉచిత కంటి పరీక్షలు

నవతెలంగాణ-మహదేవపూర్

కంటి సమస్యతో బాధపడే వారిని సుమారు 45 మందిని జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి సోమవారం వారి కోసం ప్రత్యేక బస్సు ఏర్పాటు చేశారు. వారిని కరీంనగర్ చల్మెడ ఆనందరావు(కంటి) ఆస్పత్రికి తీసుకువెళ్లి వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించనున్నట్లు తెలియ జేశారు. కంటి నిపుణులు డాక్టర్.పూదరి దత్తాగౌడ్ పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించారు.





మంత్రి సీతక్కతోనే అభివృద్ధి సాధ్యం : జయారంరెడ్డి

నవతెలంగాణ-మంగపేట

ములుగు నియోజకవర్గ అభివృద్ధి మంత్రి సీతక్కతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రాజుపేట గ్రామంలో రూ.25లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు పనులను జయరాంరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.3కోట్ల60 లక్షలతో నూతన రోడ్ల నిర్మాణం కోసం మండలానికి మంజూరు చేసిందని అన్నారు. రానున్న కాలంలో మరిన్ని అభివృద్ధి పనులను చేసి ములుగు జిల్లాను రాష్ట్రంలో ముందు వరుసలో నిలుపుతుందని అన్నాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వల్లిపల్లి శివయ్య, చందర్లపాటి శ్రీనివాస్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, పల్లికొండ యాదగిరి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



భద్రాచలంలో కోటి గోటి తలంబ్రాలు అప్పగింత

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన రామదాసు తిరుపతమ్మ తిరుపతి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి సేంద్రియ పద్ధతిలో పండించిన వరి పంట ఒలిపించి తయారు చేసే తలంబ్రాలు సోమవారం భద్రాచలంలో అప్పగించారు. సుమారు మూడు క్వింటాళ్ల తలంబ్రాలను శ్రీరామనవమి భద్రాచలంలో జరిగే సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి పాదయాత్రగా వెళ్లి అప్పగించారు. ఈ సందర్భంగా రామదాసు తిరుపతి మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహించే అవకాశం అందరికీ రాదని, ఇంతటి మహోన్నత కార్యక్రమంలో నాతో పాటు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన భక్తమండలి సభ్యులకు కోటిగోటి తలంబ్రాల సమూహం తరపున భక్త రామదాసు వారసులు కంచర్ల శ్రీనివాసరావు పుణ్య దంపతులకు భద్రాచల సీతారామ చంద్రస్వామి ఆలయ ఈవో, ఏఈవో, అర్చకులకు కృతజ్ఞతలు తెలిపారు.

తాడ్వాయి ఏఆర్ఐగా పోరిక సునిల్‌కుమార్

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండల తాసిల్దార్ కార్యాలయంలో నూతన అడిషనల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా(ఏఆర్ఐ) పోరిక సునిల్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏటూర్‌నాగారంలో విధులు నిర్వర్తించిన సునీల్‌కుమార్ తాడ్వాయి తాసిల్దార్ కార్యాలయానికి బది లీపై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన రాజు గోవిందరావుపేట మం డలానికి బదిలీపై వెళ్లారు. నూతన అడిషనల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. రెవెన్యూ పరంగా అక్రమ కార్యక్రమాలు జరిగితే సహించబోమని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

మేడారంలో తప్పిపోయిన వ్యక్తి మృతదేహం లభ్యం

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారం జాతర సందర్భంగా ఫిబ్రవరి 13, 2025న తప్పిపోయిన వ్యక్తి విండ్ ఫాల్ ఏరియా అడవిలో చనిపోయి లభించాడు. సోమవారం ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలానికి చెందిన మతిస్థిమితం లేని జబ్బ సారంగం(60) ఫిబ్రవరి 13 2025న కుటుంబ సభ్యులతో మేడారం జాతరకు వచ్చాడు. కుటుంబ సభ్యులను వదిలి ఎటు వెళ్లిపోయాడు. వారి బంధువుల సమాచారం మేరకు పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. ఇవాళ ఆ వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఆ వ్యక్తి అడవిలో తిరుగుతూ ఆహారం నీరు లేక చనిపోయి ఉండొచ్చు అని అనుమానిస్తున్నారు. వైద్యుల సహకారంతో పోస్టుమార్టం సంఘటన స్థలం వద్దనే చేయించారు. కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు తెలుస్తాయని ఎస్సైస శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.